
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
బాపట్ల జిల్లా వార్తలు
7
శుక్రవారం 15 ఆగస్టు 2025





కొల్లూరు : అరవింద వారధి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వరద

భారీ వర్షం.. నష్టం కష్టం

- చెరువుల్లా మారిన పొలాలు
- ఉధృతంగా ప్రవహిస్తోన్న కృష్ణమ్మ
- కొనసాగుతోన్న అల్పపీడన ప్రభావం
- పెట్టుబడి వర్షార్పణమేనని రైతుల ఆవేదన

అల్పపీడన ప్రభావం జిల్లాను వీడలేదు. గురువారం వరుణుడి ప్రభావం అంతగా లేకపోయినా అక్కడక్కడ ఓ మోస్తరు వర్షాలు పడ్డాయి. బుధవారం అర్ధరాత్రి పలు ప్రాంతాల్లో భారీగా వర్షం పడింది. వర్షాలతో వాగులు, డ్రెయిన్లు పొంగి ప్రవహిస్తు న్నాయి. దీంతో పొలాల్లోని నీరు బయటకు పోయే మార్గం లేకుం డా పోయింది. మూడు రోజులుగా చేలు చెరువుల్లా మారాయి. పెట్టుబడులు వర్షార్పణమేనని రైతులు కన్నీటి పర్యంత మవుతు న్నారు. ఇప్పటికి రెండు సార్లు సాగు చేపట్టి తీవ్రంగా నష్టపోయిన తమను ఆదుకోవాలని రైతులు వేడు కుంటున్నారు. మూడు రోజులుగా కురిసిన వర్షాలతో జిల్లా కేంద్రాలైన గుంటూరు, బాపట్ల, నరసరావుపేటలతో పాటు పలు పట్ట ణాలు, గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలు గురువారం కూడా ముంపులోనే ఉండ టంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ముంపు నుంచి తేరుకున్న ప్రాంతాల్లో అపరిశుభ్రతతో దుర్వాసనతో ప్రజలు అల్లాడిపో తున్నారు. శ్రీశైలం నుంచి ప్రకాశం బ్యారేజీ జలాశయాల వరకు వరద కొనసాగుతుం డటంతో వచ్చిన నీటిని వచ్చినట్లుగా దిగువకు విడుదల చేస్తు న్నారు. దీంతో కృష్ణమ్మ ఉధృతం గా ప్రవహి స్తోంది. నదీ తీరంలో గ్రామస్థులను, రైతులను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.

పొంగి ప్రవహిస్తోన్న వాగులు.. రాకపోకలకు అంతరాయం

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

ఎన్నో ఒడిదు డుకుల మధ్య ఆలస్యంగా ఖరీఫ్ సేద్యానికి సిద్ధమైన అన్నదాతలను ఎడతెరిపి లేకుండా కురిసిన వానలు కోలుకోకుండా చేశాయి. మొన్నటి వరకు తీవ్ర వర్షాభావంతో సాగు చేసిన పంటలు బెట్టకు వచ్చాయి. ప్రస్తుత వర్షాలతో పంటలు నీటి మునిగాయి. జిల్లాలో పంటలకు అపార నష్టం వాటిల్లింది. వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతులకు కంటిమీద కును కు లేకుండా పోతోంది. రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదు కావడంతో వాగులు, కా ల్వలు, డ్రెయిన్లు పొంగిపొర్లి పంట పొలా లను ముంచెత్తాయి. పొలాల్లో నిలిచిన నీటిని బయటకు పంపేందుకు అవస్థలు పడుతున్నారు. వర్షాలతో వరి విత్తనాలు చల్లిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. కొన్ని చోట్ల మొలకెత్తిన వరి నారు వర్షాలకు కొట్టుకుపోయింది. భారీ వర్షాలకు నారు కోసం చల్లిన విత్తనాలు కొన్ని ప్రాంతాల్లో కొట్టుకుపోయాయి. ఆదిలోనే వరి రైతులకు వర్షాలు నష్టాన్ని మిగిల్చాయి. గురువారం తెల్లవారుజాము నుంచి నాదెండ్ల మండల పరిధిలో కుప్పగం జి వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. చిల కలూరిపేట నుంచి శివ ప్రియనగర్ మీదు గా గణపవరం మార్గంలో ఉన్న కుప్పగంజి వాగు చప్టాపై నుంచి (మిగతా 10లో)



చెరుకుపల్లి : ఉధృతంగా ప్రవహిస్తున్న గూడవల్లిలోని ఆర్ఎం డ్రెయిన్



తెనాలి నియోజకవర్గంలో రోడ్డు పనులకు సంబంధించిన వివరాలను అధికారుల నుంచి తెలుసుకుంటున్న మంత్రి మనోహర్



నరసరావుపేట : ఉధృతంగా ప్రవహిస్తున్న వల్లెపు చెరువు అలుగు



సాగర్ 26 క్రస్ట్‌గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

వరద.. విడుదల

- సాగర్ నుంచి 26 క్రస్ట్‌గేట్ల ద్వారా..
- ప్రకాశం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక



ప్రకాశం బ్యారేజి దిగువకు ఉధృతంగా ప్రవహిస్తున్న నీరు

విజయపురిసౌత్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): అల్పపీడనం ప్రభావంతో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో కురుస్తోన్న భారీ వర్షాలతో ప్రాజెక్టులకు భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. శ్రీశైలానికి వస్తున్న వరద వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీల నుంచి కూడా నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో కృష్ణమ్మ ఉధృతంగా ప్రవహిస్తోంది. సాగర్ జలాశయానికి శ్రీశైలం నుంచి గురువారం 1,72,774 క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో ప్రాజెక్ట్ అధికారులు 26 క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేశారు. సాగర్ జలాశయం నీటిమట్టం 587.50 అడుగులు ఉంది. ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 29,534, కుడి కాల్వ ద్వారా 1540, 26 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 2,03,762 మొత్తం ఔట్‌ఫ్లో 2,37,056 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

బ్యారేజి నుంచి 5,45,412 క్యూసెక్కులు..

తాడేపల్లి టౌన్: గురువారం కూడా ప్రకాశం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. వరద ఉధృతి క్రమేపీ పెరుగుతుండడంతో దిగువ ప్రాంతాల వారు, లంక భూముల రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాల ని అధికారులు సూచించారు. ఎగువ నుంచి 5లక్షల 46 వేల 018 క్యూసెక్కుల వరదనీరు ఇన్‌ఫ్లోగా నమోదైంది. రిజర్వాయర్‌లో 14.5 అడుగుల నీటి మట్టం కొనసాగుతుండగా మొత్తం 70 గేట్లను ఎత్తి దిగువకు 5 లక్షల 45 వేల 422 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్టు జేఈ రాజేష్ తెలిపారు. తూర్పు, పశ్చిమ డెల్టా కాల్వలకు నీటి విడుదల నిలిపివేశారు.



బాపట్ల : మరుప్రోలువారిపాలెం వద్ద ఇంకా ముంపులోనే వరి పైరు



అమరావతి మండలం పెదమద్దూరులో దెబ్బతిన్న పత్తిపైరు



కొల్లూరు మండలం తిప్పలకట్ట వద్ద కోతకు గురవుతున్న పంట పొలాలు



విద్యుత్ దీపాల అలంకరణలో బాపట్ల పురపాలక సంఘ కార్యాలయం

స్వాతంత్ర్య దినోత్సవానికి ముస్తాబు

- బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాట్లు



స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై సిబ్బందికి సూచనలు చేస్తున్న కలెక్టర్ వెంకట మురళి, ఎస్పీ తుషార్ డూడి

బాపట్ల, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లా స్థాయిలో స్వాతంత్ర్య దిన వేడుకలకు బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాల మైదానం ముస్తాబైంది. భారీవర్షాలతో పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో నీరు నిలవడంతో వేడుకలను బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించాలని అధికారులు నిర్ణయించి ఏర్పాట్లు చేశారు. ఆయా ఏర్పాట్లను కలెక్టర్ వెంకటమురళి గురువారం ఎస్పీ తుషార్‌డూడి, జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ జెండాను ఆవిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు. పోలీసులు, ఎన్‌సీసీ దళాలచే గౌరవ వందనం అనంతరం మంత్రి సందేశం ఉంటుందన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శన, విధినిర్వాహణలో ఉత్తమ సేవలందించిన వారికి ప్రశంసపత్రాలు, జ్ఞాపికలు ప్రదానం జరుగుతుందన్నారు. స్వాతంత్ర్యదిన వేడుకల కవాతు సాధన ప్రక్రియను ఎస్పీ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి జేసీ ఇ.గంగాధర్‌గౌడ్, ఆర్డీవో పి.గ్లోరియా, ఏఆర్ డీఎస్పీ పి.విజయసారధి, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ జి.నారాయణ,పట్టణ సీఐ ఆర్.రాంబాబు, ఆర్ఐలు షేక్.మౌలుద్దీన్, టి.శ్రీకాంత్, తహసీల్దార్ షేక్.సలీమా తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి ప్రెసిడెంట్ పోలీసు మెడల్

నేడు అందుకోనున్న భద్రయ్య, రాజగోపాలరెడ్డి



రాజగోపాల్‌రెడ్డి



భద్రయ్య

అద్దంకి, చినగంజాం, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దిన వేడుకలను పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రెసిడెంట్ మెడల్ జాబితాలో జిల్లాకు చెందిన ఇద్దరికి చోటు దక్కింది. ముఖ్యమంత్రి సెక్యూరిటీ వింగ్ ఎస్పీగా ఉన్న అద్దంకి మండలం బొమ్మ నంపాడుకు చెందిన చెన్నుపాటి భద్రయ్య, చినగంజాం మండలం మున్నంవారిపాలెం గ్రామానికి చెందిన కుక్కల రాజగోపాలరెడ్డి శుక్రవారం అవార్డు అందుకోనున్నారు. 1991 మార్చి 16న ఆర్ఎస్ఐగా విధుల్లో చేరిన భద్రయ్య వివిధ హోదాల్లో పనిచేసి 2024 ఆగస్టు 20న ఎస్పీగా ఉద్యోగోన్నతి పొందారు. 1996లోఆయన ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ విభాగానికి ఎంపికయ్యారు. అధునా తన బాంబులు నిర్వీర్యం చేయడంలో విశేష సేవలందించారు. రెండుసార్లు బంగారు పతకాలు పొందారు. జైపూర్, కర్నూల్‌లో జరిగిన పోలీస్ డ్యూటీ మీట్‌లో ఛాంపియన్‌షిప్ సాధించారు. మెడల్ సాధించిన భద్రయ్యకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఫోన్‌లో అభినందనలు తెలిపారు.

స్వాతంత్ర్య సమరయోధుడు కుక్కల రాధాకృష్ణరెడ్డి మనవడైన కే.రాజగోపాలరెడ్డి రేణిగుంట లోని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్‌లో అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. 2012 గణతం త్ర దినోత్సవంలో ఇండియన్ పోలీస్ మెడల్, రెండు సందర్భాలలో ఆల్ ఇండియా రైల్వే మంత్రుల మెడల్స్ ఉత్తమ దర్యాప్తునకు పతకాలు డైరెక్టర్ జనరల్స్ ఇన్సిగ్నియా, జనరల్ మేనేజర్స్ మెడల్స్‌ను గతంలో సాధించారు. కోసోవో, దక్షిణ సూడాన్‌లోని ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణక మిషన్లలో కూడా ఆయన సేవలందించారు. నాలుగు ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక పతకాలు పొందారు.

స్త్రీ శక్తికి... సిద్ధం

- నేడు కార్యక్రమం ప్రారంభం
- మహిళల ఉచిత ప్రయాణానికి శ్రీకారం
- చీరాలలో ప్రారంభించనున్న మంత్రి గొట్టిపాటి
- స్థానిక ప్రజాప్రతినిధులకు ఆర్టీసీ ఆహ్వానాలు
- జీరో టిక్కెట్‌కు టిమ్ మిషన్‌లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్
- గుర్తింపు కార్డుతోనే ఉచిత ప్రయాణం

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

సూపర్ సిక్స్‌లో హామీ ఇచ్చిన మేరకు మహిళల ఉచిత ప్రయాణానికి ప్రభుత్వం సిద్ధమైంది. స్త్రీ శక్తిగా ఈ పథకానికి ప్రభుత్వం నామకరణం చేయగా 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున సాయంత్రం ప్రారంభోత్సవానికి ఆర్టీసీ సన్నాహాలు చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీ సర్వం సిద్ధం చేసింది. ముందుగా సీఎం చంద్రబాబు విజయవాడలో ఈ పథకాన్ని ప్రారంభించిన తర్వాత గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లా కేంద్రాల్లో ఆయా ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ప్రారంభిస్తామని జిల్లా ఇన్‌చార్జి ప్రజారవాణాధికారి (డీపీటీవో) సామ్రాజ్యం గురువారం తెలిపారు. ఇందుకు సంబంధించి జిల్లాల్లో ఎక్కడికక్కడ డిపోల్లో ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ఆర్టీసీ యంత్రాంగం నిర్దేశించిన ఉచిత బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అవసరమైన ఏర్పాట్లు జరిగాయి. మహిళలకు ఉచిత ప్రయాణంలో భాగంగా జీరో టిక్కెట్ అందించనున్నారు. ఈ టిక్కెట్‌కు సంబంధించి టిమ్ మిషన్లలో సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేశారు. జీరో టిక్కెట్ జారీపై కండక్టర్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు ఇప్పటికే ఆర్టీసీ అధికారులు నిర్వహించారు. అయితే ఉచిత ప్రయాణం పొందే మహిళలు ఈ రాష్ట్రానికి చెందిన వారేనని ఆధార్ వంటి ఏదో ఒక గుర్తింపు కార్డు తప్పనిసరిగా చూపించాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. జిల్లా పరిధి అధిక శాతం గ్రామీణ నేపథ్యం కలిగి ఉండడం, దాదాపు 75 శాతం ఊళ్లకు పల్లె వెలుగు సర్వీసులే నడుస్తుండడం వల్ల మహిళలకు పెద్దఎత్తున లబ్ధి చేకూరనున్నది. అన్ని చోట్లా స్త్రీశక్తి పథకం మార్గదర్శకాల గురించి మహిళలకు (మిగతా 10లో)

చీరాల బస్‌స్టేషన్



సమన్వయంతో పనిచేయాలి

అధికారులకు మంత్రి గొట్టిపాటి ఆదేశం



ముప్పవరం పార్టీ కార్యాలయంలో చెక్కులు అందచేస్తున్న మంత్రి గొట్టిపాటి

పంగులూరు, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. మండలంలోని ముప్పవరంలోని టీడీపీ కార్యాలయంలో గురువారం వివిధ శాఖల అధికారులు, పార్టీనేతలతో మంత్రి సమీక్షించారు. ఉపాధి నిధులతో చేపట్టిన పను లకు సంబంధించిన బిల్లుల చెల్లింపు ప్రక్రియను పూర్తి చేయాలని డ్వామా పీడీ.విజయలక్ష్మి, పంచాయితీరాజ్ ఈఈ.వేణుగోపాలరెడ్డికి సూచించారు. సీసీ, బీటీ రోడ్లకు రూ.16 కోట్లు చొప్పున నిధులు మంజూరయ్యాయని వెంటనే పనులు చేపట్టాలన్నారు. అర్హులకు స్థలాలు అందచేసేం దుకు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ సింగారావును ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలోని 56 కుటుంబాలకు మంజూరైన రూ.43,44,959 సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు సింగయ్య, సుమంత్, పాండురంగస్వామి, ఏపీవోలు సంతోషం, రమాదేవి, టీడీపీ మండల అధ్యక్షుడు రావూరి రమేష్, నాయకులు జయంత్, కె.వి.సుబ్బారావు, కుక్కపల్లి ఏడుకొండలు, గుర్రం ఆదిశేఖర్,డీసీ, పీఏసీఎస్ అధ్యక్షులు కుక్కపల్లి ఆంజనేయులు, అల్లంనేని బ్రహ్మానంద స్వామి, రావుల సింగరకొండ, బత్తుల వెంకటరావు, గొల్లపూడి ఆంజనేయులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లపై గృహ విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించాలి
- ఏపీ సీపీడీసీఎల్ టెక్నికల్ డైరెక్టర్ మురళీకృష్ణయాదవ్

8

కరువు రహిత రాష్ట్రంగా చేయడమే లక్ష్యం
- కలెక్టర్లకు సూచించిన సీఎం చంద్రబాబునాయుడు

సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడిలో రైళ్ల స్టాపేజ్‌ల పునరుద్ధరణ

రైతు సంక్షేమమే ధ్యేయం

ట్రాక్టర్ల ర్యాలీ.. సభలో ఎమ్మెల్యే ఆనందబాబు



ర్యాలీలో ట్రాక్టర్ నడుపుతున్న ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): దేశానికి వెన్నెముక లాంటి రైతును ఆదుకోవడంతో పాటు వారికి సంక్షేమ ఫలాలను అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు. అన్నదాత సుఖీభవ సంబరాల్లో భాగంగా గురువారం నియోజకవర్గంలోని టీడీపీ శ్రేణులు ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వేమూరు ఎన్టీఆర్ పురవేదిక వద్ద నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. ధాన్యం నగదు కోసం వైసీపీ హయాంలో రైతులు ఉద్యమాలు చేయాల్సి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక జగన్ పాలనలోని బకాయిలను రూ.1674 కోట్లు జమ చేశామన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేస్తున్నామన్నారు. ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కౌలు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చేలా, వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు.

వైఎస్ కుటుంబానికి రాజకీయ గ్రహణం

వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబానికి రాజకీయ గ్రహణం పట్టిందని ఆనందబాబు తెలిపారు. జడ్పీటీసీ ఎన్నికల ద్వారా జగన్‌కు ఓటర్లు గుణపాఠం చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్ చైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిశోర్ కుమార్ మండల అధ్యక్షుడు గాజుల వెంకటసుబ్బయ్య, నాయకులు షేక్ అనీఫ్, మైనేని మురళీకృష్ణ, తూనుగుంట్ల సాయిబాబు, వాకా శేషుబాబు, ఇక్కుర్తి నాగయ్య, గొట్టిపాటి గంగాధర్, బుల్లబ్బాయి, శివారెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

కడప అడ్డాలో.....టీడీపీ జెండా

- ఎమ్మెల్యే యరపతినేని



పిడుగురాళ్ల, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): కడప జిల్లా వైఎస్ ఇలాఖాలో 50 ఏళ్ల అరాచకాలకు, హింసకు ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగిన ఎన్నికలతో తెరపడిందని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్‌పీటీసీకి జరిగిన ఉప ఎన్నికలలో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించడం పట్ల ఎమ్మెల్యే యరపతినేని సంతోషం వ్యక్తం చేస్తూ 40 ఏళ్లుగా ప్రజాస్వామ్యానికి పాతర వేస్తూ ఎవరినీ పోటీ చేయనీయకుండా ఓటింగ్‌లో పాల్గొనకుండా రిగ్గింగ్ చేసి గెలుస్తూ తమది గొప్ప కుటుంబం అని చెప్పుకునే వైఎస్ కుటుంబం పులివెందులలో డిపాజిట్ కూడా తెచ్చుకోలేక పోయిందన్నారు. కొన్ని దశాబ్దాలుగా ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ ఓటింగ్‌లో పాల్గొనకుండా ప్రజాస్వామ్యానికి పాతర వేస్తూ హత్యలు, దాడులు, ఆస్తుల ధ్వంసం వంటి చరిత్రతో గెలుస్తూ వచ్చిన జగన్‌రెడ్డికి ఇప్పుడు ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగిన ఎన్నికలను చూసైనా బుద్ధి తెచ్చుకోవాలన్నారు. చంద్రబాబు వయసును కూడా గుర్తెరగకుండా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. జగన్, చంద్రబాబుతో పోటీ పడి ఇప్పుడైనా తిరుపతి మెట్లు ఎక్కగలడా అని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికలలో కూడా ప్రజాస్వామ్యాన్ని బతికించి అరాచక పార్టీలను భూస్థాపితం చేయాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఓటర్లను, ప్రజలను కోరారు.

ఎన్నికల ఫలితాలతో జగన్‌కు నిద్రలేని రాత్రులు

- ప్రత్తిపాటి ఎద్దేవా



చిలకలూరిపేట, ఆగస్టు14 (ఆంధ్రజ్యోతి): ప్రజాగ్రహం పెల్లుబికితే డిపాజిట్లు గల్లంతేనని జగన్‌కు ఉప ఎన్నికల ఫలితాలతో తెలిసొచ్చిందని, ఇక ఆయనకు నిద్రలేని రాత్రులేనని స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గురువారం అన్నారు. తన క్యాంపు కార్యాలయంలో ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడుతూ, వైఎస్ కుటుంబం నాలుగు దశాబ్దాలుగా పులివెందులలో నడిపించిన రాజారెడ్డి రాజ్యాంగానికి ఉప ఎన్నికల ఫలితాలతో శుభం కార్డు పడిందని చెప్పారు. పులివెందుల గడ్డ తన కబంధ హస్తాల నుంచి జారిపోవడంపై జగన్ రగలిపోతున్నాడని, ఉపఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరగలేదని గొంతుచించుకునే ముందు తన హయాంలో జరిగిన ప్రతి ఎన్నికపై జగన్ ఒక్కసారి ఆత్మావలోకనం చేసుకోవాలని అన్నారు. పులివెందుల, ఒంటిమిట్టలో టీడీపీ అభ్యర్థుల్ని గెలిపించి అరాచకశక్తుల ఆటకట్టించిన అక్కడి ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు.

17న స్కూల్ గేమ్స్ వాలీబాల్ ఎంపికలు

గుంటూరు (క్రీడలు) ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఉర్దూ పాఠశాలలో జరగవలసిన వాలీబాల్ పోటీలు వర్షం కారణంగా వాయిదా పడినట్టు జిల్లా కార్యదర్శి ఎం రవి తెలిపారు. మరలా ఈ పోటీలను వేజెండ్ల జిల్లా పరిషత్ పాఠశాలలో ఈ నెల 17న నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అండర్-15 బాల బాలికల విభాగంలో జరగనున్న ఈ పోటీలకు ప్రతి పాఠశాల నుంచి ఇద్దరు క్రీడాకారులు మాత్రమే ఎంపికకు హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావుని (9912110749) సంప్రదించాలని కోరారు.

స్మార్ట్ మీటర్లపై గృహ విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించాలి

ఏపీ సీపీడీసీఎల్ టెక్నికల్ డైరక్టర్ మురళీకృష్ణయాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న డైరక్టర్ మురళీకృష్ణయాదవ్, పక్కన ఎస్ఈ రమేష్, హాజరైన అధికారులు

గుంటూరు, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): కొత్తగా ఏర్పాటు చేయనున్న స్మార్ట్ మీటర్లపై గృహ విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించాలని ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ సంస్థ టెక్నికల్ డైరక్టర్ ఆవుల మురళీకృష్ణ యాదవ్ అధికారులకు సూచించారు. గుంటూరు విద్యుత్ భవన్‌లోని స్కాడా సమావేశ మందిరంలో గుంటూరు సర్కిల్ ఆపరేషన్ ఎస్ఈ చల్లా రమేష్‌తో కలిసి గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. స్మార్ట్ మీటర్లపై ఉన్న అపోహలను తొలగించేలా వినియోగదారులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ముందుగా ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య సంబంధిత కనెక్షన్‌లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయటమే తొలి ప్రాధాన్యంగా ఉండాలని స్పష్టం చేశారు. సాంకేతిక అంతరాయాలపై ఫిర్యాదులొస్తున్నాయని, అటువంటి సమస్యల్లేకుండా చూడాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షించి విద్యుత్ సరఫరాలో లో వోల్టేజ్ సమస్యలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. అలానే వినియోగదారుల నుంచి ప్రభుత్వం ఎప్పటికప్పుడు అభిప్రాయసేకరణ చేస్తోందని, విద్యుత్‌శాఖ పనితీరుపై ప్రజల్లో ప్రస్తుతం 70 శాతంగా ఉందని, దాన్ని 80 శాతానికి పైగా పెంచాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ పనుల్లో పురోగతిని అడిగి తెలుసుకున్నారు. సమీక్షా సమావేశంలో సంస్థ ఫైనాన్స్ డైరక్టర్ వెంకటేశ్వర్లు, గుంటూరు టౌన్-1 ఆపరేషన్ ఈఈ తిరుమలశెట్టి శ్రీనివాసబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తాడేపల్లిలో యూకో బ్యాంక్ జోనల్ కార్యాలయం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అధికారులు

తాడేపల్లి టౌన్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): కోల్‌కతా ప్రధాన కేంద్రంగా నడుస్తున్న యూకో బ్యాంక్ ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ జోనల్ కార్యాలయాన్ని తాడేపల్లి మణిపాల్ ఆసుపత్రి ఎదురుగు గురువారం యూకో బ్యాంక్ ఎండి అండ్ సీఈవో అశ్వనికుమార్ వర్చువల్‌గా పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. డిప్యూటీ జనరల్ మేనేజర్ మరియు జోనల్ మేనేజర్ ఎస్ శరవణన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ జోనల్ హెడ్ అండ్ ఏజీఎం ప్రశాంతకుమార్, అధికారులు పాల్గొన్నారు. సీఈవో అశ్వనికుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 48 బ్రాంచ్‌లు ఉన్నాయన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 8 బ్రాంచ్‌లు, ఉమ్మడి కృష్ణా జిల్లాలో 9 బ్రాంచ్‌లు ఉన్నాయన్నారు. త్వరలో మరో 8 బ్రాంచ్‌లు ప్రారంభం కాబోతున్నాయని తెలిపారు. యూకో బ్యాంక్ తరఫున ప్రస్తుతం సుమారుగా రూ.49160 కోట్ల టర్నోవర్ ఉందని దాన్ని మరింత పెంచుతామని జోనల్ మేనేజర్ శరవణన్ తెలిపారు. వినియోగదారులకు అన్ని పథకాలను యూకో బ్యాంక్ చేరువ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు స్థానికులు పాల్గొన్నారు.

జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారిగా సీహెచ్ ఆశారాణి



గుంటూరు(తూర్పు), ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారిగా సీహెచ్ ఆశారాణిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. విజయవాడలో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆమె జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్‌గా పదోన్నతి పొందారు. గుంటూరు కార్మిక శాఖ కార్యాలయంలో గురువారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆశారాణి మాట్లాడుతూ గతంలో గుంటూరు, తెనాలి ప్రాంతాల్లో సహాయ కమిషనర్ ఆఫ్ లేబర్‌గా విధులు నిర్వహించానని, పదోన్నతిపై జోన్‌కు రావడం సంతోషంగా ఉందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే కార్మికులు నేరుగా కలవచ్చన్నారు. ఈ శ్రమ్ పోర్టల్‌లో తమ పేర్లును నమోదు చేసుకోవాలని సూచించారు.

మద్యానికి బానిసైన యువకుడి ఆత్మహత్య

గుంటూరు, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : స్థానిక నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్డిపాలెంకు చెందిన నన్నెపోగు ఎలీషా అనే యువకుడు మద్యానికి బానిసై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పిడుగురాళ్ల పరిధిలోని జానపాడు గ్రామానికి చెందిన నన్నెపోగు రాహేలు, నాగయ్య దంపతులకు ఒక కుమార్తె, ఇరువురు కుమారులు ఉన్నారు. కొద్ది సంవత్సరాలుగా వారు రెడ్డిపాలెంలో ఉంటున్నారు. రాహేలు అపార్టుమెంట్‌లో వాచ్‌మెన్‌గా ఉంటుండగా ఆమె భర్త నాగయ్య లారీడ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. చిన్న కుమారుడు ఎలీషాకు వివాహం జరిగింది. ఎలీషా, ఆయన భార్య భార్గవి ఇరువురూ రెడ్డిపాలెంలో రాహేలు ఉంటున్న అపార్టుమెంట్ పక్కనే ఇల్లు అద్దెకు తీసుకొని ఉంటున్నారు. ఎలీషా సమీపంలోని స్కూల్ హాస్టల్లో దోబీగా పనిచేస్తుంటాడు. ఎలీషా మద్యానికి బానిస అయ్యాడు. ఇలా ఉంటే రాహేలు, చిన్న నాగయ్య దంపతులు పది రోజుల క్రితం వారి ఊరెళ్ళారు. కాగా గురువారం మధ్యాహ్నం ఎలీషా మద్యం సేవించి వచ్చాడు. భార్గవి ప్రస్తుతం ఎనిమిదో నెల గర్భవతి. ఎలీషా భార్య భార్గవి సమీపంలోని పెద్దమ్మ ఇంటికి వెళ్ళింది. ఆ సమయంలో ఎలీషా ఒక్కడే ఇంటిలో ఉన్నాడు. సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా ఎలీషా ఇంటిలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని ఉన్నాడు. మృతుడి తల్లి రాహేలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.



ఊరకుంట వద్ద సంచరిస్తున్న మొసలి

మరలా మొసలి ప్రత్యక్షం

దుర్గి, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): దుర్గి శివారులోని ఊరకుంటలో ఇటీవల కాలంలో భారీ మొసలి ప్రత్యక్షమైన సంగతి తెలిసిందే. ఆ మొసలిని పట్టుకునేందుకు అధికారులు బోన్ కూడా ఏర్పాటు చేశారు. అయితే ఆ మొసలిని పట్టుకునేందుకు అధికారులు ప్రయత్నం చేయలేదు. దీంతో గురువారం ఊరకుంట వద్ద మొసలి మరోసారి ప్రత్యక్షమైంది. మొసలిని పట్టుకొని వేరే ప్రాంతానికి తరలించాలని గ్రామస్తులు అధికారులను వేడుకుంటున్నారు.

తుమ్మలపాలెం సర్పంచ్‌కు అరుదైన గౌరవం

- ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనే అవకాశం



చల్లా నాగమల్లేశ్వరి

ప్రత్తిపాడు, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): తుమ్మలపాలెం సర్పంచ్ చల్లా నాగమల్లేశ్వరికి అరుదైన గౌరవం దక్కింది. ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనే అవకాశం దక్కింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆహ్వానం లభించడంతో ఆమె ఢిల్లీకి పయనమయ్యారు. స్వచ్ఛ గ్రామం, స్వచ్ఛ పంచాయతీలో ఈ గ్రామం ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ గ్రామంలో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం, రాష్ట్రంలోనే ఆదర్శప్రాయంగా నిలిచింది. ప్రస్తుతం జిల్లాలో ట్రైనింగ్ సెంటర్‌గా కూడా ఉంది. ఈ క్రమంలో ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనేందుకు రాష్ట్రం నుంచి ఇద్దరు సర్పంచ్‌లకు ఈ అవకాశం దక్కగా వారిలో తుమ్మలపాలెం సర్పంచ్ చల్లా నాగమల్లేశ్వరి ఒకరు కావడం విశేషం.

నాలుగో రోజుకు చేరిన బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి నిరసన

తెనాలి అర్బన్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి పద్మావతి చేపట్టిన నిరసన దీక్ష గురువారం నాలుగో రోజుకు చేరింది. కస్టమర్ సర్వీస్ సెంటర్ ప్రైవేటీకరణను రద్దు చేయాలని కోరుతూ నిరసన దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. అధికారులు దిగి వచ్చే వరకు పోరాటం ఆగదన్నారు.

వైసీపీ నేత అంబటి మురళిపై కేసు నమోదు

పొన్నూరుటౌన్, ఆగస్టు14 (ఆంధ్రజ్యోతి): వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అంబటి మురళికృష్ణపై పొన్నూరు రూరల్ పోలీసులు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రూరల్ ఎస్ఐ గండు కిరణ్ కథనం ప్రకారం మండల పరిధిలోని ఆలూరు గ్రామానికి చెందిన పొలు రాజు అనే యువకుడికి ఆయన భార్యకు మనస్పర్థలు ఏర్పడగా పొలు రాజు భార్య ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసింది. అయితే ఈ వివాదం నేపథ్యంలో వైసీపీ నాయకుడు అంబటి మురళీకృష్ణ కల్పించుకొని పొలు రాజుపై అసత్యాలు ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేయడమే కాకుండా తన పరువుకు భంగం కలిగించాడని ఆరోపిస్తూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పొలు రాజు ఫిర్యాదు మేరకు అంబటి మురళీకృష్ణపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ తెలిపారు.

కరువు రహిత రాష్ట్రంగా చేయడమే లక్ష్యం

కలెక్టర్లకు సూచించిన సీఎం చంద్రబాబు



సమావేశానికి హాజరైన కలెక్టర్ జె.వెంకటమురళి, వివిధ శాఖల అధికారులు

బాపట్ల, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : కరువు రహిత రాష్ట్రంగా చేయడమే లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కలెక్టర్లకు తెలిపారు. జలవనరులు, నీటిపారుదల అంశాలపై అన్నిజిల్లాల కలెక్టర్లు, సాగునీటి సంఘాల నాయకులతో అమరావతి నుంచి ముఖ్యమంత్రి గురువారం వీక్షణ సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లా నుంచి కలెక్టర్ జె.వెంకటమురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ భూగర్భజలాలను పెంచటానికి అధికారులు, సాగునీటి సంఘాల నాయకులు సంయుక్తంగా కృషి చేయాలని చెప్పారు. సాగు, తాగునీటి చెరువులు, కాల్వలన్నిటిని నీటితో నింపాలన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న చెరువులు, కాల్వల మరమ్మతు పనుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. జలవనరులను కాపాడుకోవటంలో సాగునీటి సంఘాల నాయకులు భాగస్వాములు కావాలన్నారు. పూడికతీత పనులు పూర్తిగా చేయాలని ఆయకట్టు చివరి భూములకు నీరు అందించటం లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.

● భారీ వర్షాలతో చెరువులు, పంటకాల్వలు దెబ్బతినకుండా పర్యవేక్షించాల్సిన బాధ్యత సంఘాల నాయకులపై ఉందని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. అనంతరం జలవనరుల శాఖాధికారులు, సాగునీటి సంఘాల నాయకులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని చెరువులు, కాల్వల మరమ్మతుపనులు అన్నిటిని సంఘాల నాయకులు పరిశీలించాలన్నారు. వర్షాల సమయంలో పొంగిపొర్లకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ జి.గంగాధర్‌గౌడ్, జలవనరులశాఖ ఎస్ఈ అబూసలీమ్, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వర్షాలపై మంత్రి పార్థసారధి వాకబు

బాపట్ల జిల్లాలో కురిసిన భారీవర్షంపై రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి ఫోన్‌లో కలెక్టర్ జె.వెంకటమురళిని వాకబ్ చేశారు. వర్షాలతో నష్టపోయిన రైతులకు తక్షణమే సహాయం చేయాలని ఆదేశించారు. రానున్న రెండురోజుల వర్షాలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎగువ నుంచి వచ్చే వరదనీరు వల్ల లంకగ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.



అగస్త్యా లాంచీ

అందుబాటులోకి అగస్త్య లాంచీ సర్వీసులు

విజయపురిసౌత్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): గత మూడు నెలలుగా నాగార్జున కొండకు నిలిచిపోయిన ఎంఎల్ అగస్త్య లాంచీ సర్వీసులు గురువారం నుంచి అందుబాటులోకి వచ్చాయి. గత ఆదివారం పర్యాటక శాఖ జీఎం చందన నాంచారయ్య విజయపురిసౌత్‌లోని లాంచీ స్టేషన్‌లో అగస్త్య లాంచీ మరమ్మతు పనులు ప్రారంభించారు. లాంచీ మరమ్మతులు పనులు పూర్తి కావడంతో టూరిజం అధికారులు గురువారం నాగార్జున కొండకు అగస్త్య లాంచీని ట్రయిల్ రన్ నిర్వహించారు. ట్రయల్ రన్ విజయవంతం కావడంతో నాగార్జున కొండతోపాటు శ్రీశైలానికి అగస్త్య లాంచీని తిప్పేందుకు అధికారులు సన్నద్ధమయ్యారు. ఈ కార్యక్రమంలో లాంచీ యూనిట్ మేనేజర్ వినయ్‌తుల్లా, పులుసు వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది

- కొమ్మాలపాటి శ్రీధర్



నరసరావుపేట టౌన్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : పులివెందులలో 30 సంవత్సరాల తర్వాత ప్రజాస్వామ్యం గెలిచిందని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైఎస్ కుటుంబం అరాచకాలు, హింసకి కడప జిల్లా ప్రజలు చరమగీతం పాడారని, భవిష్యత్తులో ప్రజాస్వామ్యబద్ధంగా ఏ ఎన్నిక జరిగినా తెలుగుదేశం పార్టీదే విజయమని పులివెందుల ఓటర్లు నిరూపించారన్నారు. ఎన్నో ఏళ్ళుగా కనీసం నామినేషన్ కూడా వేయనీయకుండా అప్రజాస్వామికంగా గెలుపొందుతూ వచ్చారని, నేడు ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఎన్నికలో పులివెందుల జడ్పీటీసీ స్థానాన్ని టీడీపీ కైవసం చేసుకోవడమే కాకుండా వైసీపీ డిపాజిట్ గల్లంతయిందని అన్నారు. ఒంటిమిట్టలో టీడీపీని భారీ మెజారిటీతో గెలిపించమే కాకుండా ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే ఏ ఎన్నిక ఫలితమైన ఇలానే ఉంటుందని కడప ప్రజలు నిరూపించారని అన్నారు.

సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడిలో రైళ్ల స్టాపేజీల పునరుద్ధరణ

గుంటూరు, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడితో పాటు గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని మిర్యాలగూడ, నల్గొండలో కొన్ని రైళ్లకు తొలగించిన స్టాపేజ్‌లను రైల్వే శాఖ పునరుద్ధరించింది. నంబరు. 12603 చెన్నై సెంట్రల్ - హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌కి ఈ నెల 15వ తేదీ నుంచి సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండలో స్టాపేజ్‌లను పునరుద్ధరించారు. నంబరు. 12733 తిరుపతి - లింగంపల్లి నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్‌కి పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడలో, నంబరు. 17015 భువనేశ్వర్ - సికింద్రాబాద్ విశాఖ ఎక్స్‌ప్రెస్‌కి సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండలో నిలుపుదల పునరుద్ధరించారు. నంబరు. 17212 యశ్వంత్‌పూర్ - మచిలీపట్నం కొండవీడు ఎక్స్‌ప్రెస్‌కి కంభం, నంబరు. 17256 లింగంపల్లి - నరసపూర్‌కు మంగళగిరి, నంబరు. 17625 కాచీగూడ - రేపల్లె ఎక్స్‌ప్రెస్‌కి వేజండ్ల, నంబరు. 17255 నరసపూర్ - లింగంపల్లికి నల్గొండ, నంబరు. 17643 చెంగల్‌పట్టు - కాకినాడ రైలుకు మంగళగిరి, న్యూగుంటూరు, నంబరు. 17216 ధర్మవరం - విజయవాడ ఎక్స్‌ప్రెస్‌కి మార్కాపురం రోడ్డులో స్టాపులను పునరుద్ధరించారు. ఈ నెల 18వ తేదీ నుంచి నంబరు. 17232 నాగర్‌సోల్ - నరసపూర్ ఎక్స్‌ప్రెస్‌కి సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండలో నిలుపుదల సౌకర్యాన్ని తిరిగి అమలులోకి తీసుకొచ్చినట్లు డీఆర్ఎం సుధేష్ణ సేన్ ఒక ప్రకటనలో తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.20 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	123, 132, 142
చికెన్ విత్ స్కిన్(కిలో)	230.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	240.00

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె

జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి విజయం హర్షణీయం

● డాక్టర్ గ్లోరియానేట్ సోపాటి

పిట్టలవానిపాలెం, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : పులివెందుల, ఒంటిమిట్ట జిల్లా పరిషత్ స్థానాలకు జరిగిన ఎన్నికల ఫలితాల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించటంపై వారికి తెలుగుమహిళ మండల అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరియానేట్ సోపాటి శుభాకాంక్షలు తెలిపారు. గత సార్వత్రిక ఎన్నికల కూటమి విజయోత్సవాన్ని గుర్తుచేశారని పేర్కొన్నారు. వైసీపీ పెద్దలు నోటికొచ్చినట్లు మాట్లాడుతూ అహంకారి దోరణి ప్రదర్శిస్తున్నారని ఆమె ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌లకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ నియోజకవర్గ ప్రజలకు విశేష సేవలందిస్తున్నారని అన్నారు. నియోజకవర్గ, మండల కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఆమె స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షాలు తెలిపారు.

ఎంపీడీవోలకు శిక్షణ తరగతులు

కర్లపాలెం, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ఎంపీడీవోలు మండలాల్లోని ప్రజలకు పారదర్శకంగా మెరుగైన సేవలందించటానికి శిక్షణ తరగతులు ఉపయోగపడుతాయని ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు అన్నారు. బాపట్ల విస్తరణ శిక్షణ కేంద్రం ఏపీఎస్ఐఆర్డీ కమిషనర్ సౌజన్యంతో తిరుపతి, ప్రకాశం, బాపట్ల, గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల నుంచి 48మంది ఎంపీడీవోలకు నెలరోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. శిక్షణలో భాగంగా గురువారం భాగంగా కర్లపాలెం మండలపరిషత్ ఉపాధిహామీ పథకం, పంచాయతీ కార్యాలయాలను సందర్శించి రికార్డులను పరిశీలించి అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈటీసీ విస్తరణాధికారులు సీనియర్ ఫ్యాకల్టీ కె.లలిత పి.రామకృష్ణ, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏవో రజని తదితరులు పాల్గొన్నారు.

నేడు జంతువధ నిషేదం

● కమిషనర్ జి.రఘునాధరెడ్డి

బాపట్ల ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా శుక్రవారం జంతువధ నిషేధించినట్లు కమిషనర్ జి.రఘునాధరెడ్డి తెలిపారు. కావున పురపాలక సంఘం పరిధిలోని చికెన్, మటన్ స్టాల్స్, నాన్‌వెజ్ రెస్టారెంట్‌లు, హోటల్స్ యజమానులు సహకరించాలని ఆయన కోరారు.

పులివెందులలో పరాజయం జగన్‌కు రాజకీయ సమాధి : కొల్లా

బాపట్ల, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): రాజారెడ్డి హయాం నుంచి జగన్ జమాన వరకు సాగిన ఆ కుటుంబ ఏకపక్ష ఆరాచక ఎన్నికల దుర్మార్గాలపై మొట్టమొదటిసారిగా జనం దండెత్తి పులివెందులలో విజయవిహారం చేసిన అపూర్వ చరిత్ర ఇది అని సంగం డెయిరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్యచౌదరి పేర్కొన్నారు. దశాబ్దాలుగా ఓటు వేసే అవకాశమే రాక జగన్ కుటుంబ నిరంకుశ ఏకగ్రీవ ఎన్నికల నిర్ణయాలతో నిస్సహాయులుగా మిగిలి పోయిన ప్రజలు కూటమి పాలనలో వచ్చిన స్వేచ్ఛ స్వాతంత్ర్యంతోనే సునామీ సృష్టించి పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయానికి దోహదపడ్డారన్నారు. ఈ విజయం వైసీపీ రాజకీయ సమాధికి ప్రారంభమని కొల్లా అన్నారు.

టీడీపీ గెలుపుపై హర్షం

చెరుకుపల్లి, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): జడ్పీటీసీ ఉప ఎన్నికలు జరిగిన రెండు చోట్లా టీడీపీ ఘన విజయం సాధించడంపై సాగునీటి సంఘాల డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ ఎం.రాధాకృష్ణమూర్తి, టీడీపీ బీసీసెల్ ఉపాధ్యక్షుడు దివిరాంబాబు, టీడీపీ మాజీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, నాయకులు కొనకాల రవికిరణ్ హర్షం వ్యక్తం చేశారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

భట్టిప్రోలు(కొల్లూరు), ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : లంక గ్రామాలకు వరద ముంపు పొంచి ఉండటంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏవో బ్రహ్మరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలపరిధిలోని పెదపులివర్రు, చింతమోటు గ్రామాల మధ్య చినరేవుపై ఉన్న చప్టాను ఆయన పరిశీలించారు. వరద నీరు ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని, ప్రస్తుతం వస్తున్న వరద నీటి వల్ల పంటలకు ఎటువంటి ప్రమాదం లేదన్నారు. పొలాల్లోకి వరద నీరు చేరితే ఆ నీరు బయటకు వెళ్లే విధంగా దారులు చేసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈవోలు కె.లక్ష్మీప్రసన్న, బుష్, అఖల, వీహెచ్ఏ, రైతులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

● వైసీపీ నాయకులు

బాపట్ల, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : భారీ వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని కంకటపాలెం, చెరువుజమ్ములపాలెం, నరసాయపాలెం, మూలపాలెం తదితర గ్రామాల్లో నీట మునిగిన వరిపొలాలను గురువారం వైసీపీ నాయకులు పరిశీలించారు. రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఆదుకొని రైతకు సాయం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ డి.సీతారామిరెడ్డి, మాజీ వైస్‌చైర్మన్ పిన్నిబోయిన ప్రసాద్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు రాఘవరెడ్డి, మండల అధ్యక్షుడు ఏడుకొండలు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జ్వరాలపై అవగాహన ర్యాలీ

అమృతలూరు, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రాథమిక వైద్యఆరోగ్య సిబ్బంది జర్వాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి వెంకటలక్ష్మి మాట్లాడుతూ దోమల వల్ల మలేరియా, బోదకాలు, చికున్‌గున్యా, మెదడువాపు వ్యాధులు ప్రబలుతాయని చెప్పారు. ఇంటి పరిసరాల్లో, ఆరుబయట నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. మలేరియా సబ్‌యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, కొల్లి శ్రీనివాసరెడ్డి, మండే బాబురావు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కృష్ణానదికి పోటెత్తిన వరదనీరు

● బలహీనంగా కరకట్ట
● కనీసం పెట్రోలింగ్ నిర్వహించని ఆర్‌సీ అధికారులు
● భయాందోళనలో తీరప్రాంత వాసులు


పెనుమూడి కృష్ణానదికి పోటెత్తిన వరదనీరు


ముంపునకు గురైన పొలాలను పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి ఎండీ ఫారూక్

రేపల్లె, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): కృష్ణానదికి ఎగువ నుంచి వరద నీరు పోటెత్తటంతో తీరప్రాంత ప్రజలు భయాందోళన చెందుతున్నారు. మండలంలోని పెనుమూడి కృష్ణానదికి వరదనీరు పోటెత్తింది. గురువారం ప్రకాశం బ్యారేజీ దిగువకు 5లక్షల 6వేల క్యూసెక్కుల వరదనీరు వదలటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కృష్ణానది కరకట్ట వెంబడి ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు పెనుమూడి కృష్ణానది వరద ఉధృతిని పరిశీలించి పల్లెపాలెంలోని కృష్ణానది ఒడ్డున ఉన్న మత్స్యకారులను వరద ఉధృతి పెరిగితే సురక్షితప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని ప్రజలకు వివరించారు. ప్రస్తుతం ఎలాంటి ఇబ్బంది ఉండదని ఇంకో 2లక్షల క్యూసెక్కుల నీరు విడుదలైతే కొంతమేర ఇబ్బంది కలగవచ్చని తెలిపారు. మండలంలోని పెనుమూడి, రావిఅనంతవరం, ఝైనేని వారిపాలెం, రాజుకాల్వ, లక్ష్మీపురం, లంకేవానిదిబ్బ గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ఆయా గ్రామాల రెవెన్యూ అధికారులను ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు పరిస్థితులను అడిగి తెలుసుకుంటున్నారు. కరకట్ట వెంబడి ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాంబాబు, రెవెన్యూ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


లిఫ్ట్‌ఇరిగేషన్ స్కీంవద్ద అడ్డుపడిన తూటికాడ

మురుగునీరు పారుదలకాక రైతుల అవస్థలు

● తూటికాడ తొలగించాలంటూ నిరసన

మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పంట పొలాల్లో వర్షపునీరు చేరటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రేపల్లె ఊరు బయట ఉప్పూడి డ్రైన్లలో గుర్రపుడెక్క విపరీతంగా పేరుకుపోవటంతో మురుగునీరు పారుదలగాక వందలాది ఎకరాలు నీటిలోనే ఉన్నాయంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పలుమార్లు ఇరిగేషన్, డ్రైనేజీ అధికారులకు తెలిపిన దృష్టి సారించిన దాఖలాలు లేవు. గురువారం డ్రైనేజీ కార్యాలయం వద్ద డ్రైన్‌లో తూటికాడ తొలగించాలంటూ రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఐదేళ్లు నరకయాతన పడ్డామని తూటికాడ తొలగించకపోవడంతో ప్రతి ఏడాది పంటంతా నీటిపాలవుతుందని కూటమి పాలనలోనైనా రైతులకు మేలు జరుగుతుందని ఆశించాము కానీ ఈ ప్రభుత్వం కూడా అదేవిధంగా తయారైందన్నారు. నాలుగు నెలల నుంచి డ్రైనేజీ అధికారుల చుట్టూ ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇరిగేషన్ కార్యాలయంలో ఏఈని ఎప్పుడు కలుద్దామని వెళ్లినా క్యాంప్‌లో ఉన్నారు ఊరిలో లేరంటూ సమాధానం ఇస్తున్నారే తప్పా కార్యాలయంలో కనిపించిన దాఖలాలు లేవు. ఉన్నతాధికారులు దృష్టిసారించి డ్రైన్లలో తూటికాడను తొలగించి పంటపొలాల్లో తిష్ట వేసిన నీటిని బయటకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న ఆర్ఎం డ్రైన్

● ముంపులో పంట పొలాలు

చెరుకుపల్లి, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): రెండు రోజులుగా కురిసిన వర్షాలకు గూడవల్లిలోని ఆర్ఎం డ్రైన్ ఉధృతంగా ప్రవహిస్తుంది. దీనికి తోడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం వద్ద తూటికాడ అడ్డుపడటంతో పై పొలాలు ముంపు బారినపడ్డాయి. గురువారం ముంపు బారిన పడిన పొలాలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి ఫారూఖ్ రైతులతో మాట్లాడుతూ వీలైనంత త్వరలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం వద్ద అడ్డుపడిన తూటికాడను తొలగించే విధంగా నీటిపారుదలశాఖ అధికారులతో మాట్లాడుతామన్నారు.

డ్రెయిన్‌లో తూటికాడ తొలగింపు

మండలంలోని నడింపల్లి, పొన్నపల్లి, డ్రెయిన్ ప్రవాహానికి తూటికాడ అడ్డంగా ఉండటంతో నడింపల్లి రైతులు మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన ఆదేశాల మేరకు ప్రొక్లైనర్ ద్వారా తూటికాడను తొలగించారు. ఈ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ఎండీ ఫారూఖ్, గూడవల్లి సాగునీటి సంఘం అధ్యక్షుడు గోగినేని రామాంజనేయులు, సూరి, రైతులు పాల్గొన్నారు.

డ్రాపవుట్స్ నిరోధించాలి.. బాలిక విద్యను ప్రోత్సహించాలి

● జిల్లా విద్యాశాఖాధికారి పురుషోత్తం



సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో పురుషోత్తం

బాపట్ల, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో డాపవుట్స్ నిరోధించి బాలికా విద్యను ప్రోత్సహించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.పురుషోత్తం తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యసాధన, జాతీయ విద్యావిధానంలో భాగంగా గురువారం హోటల్ గౌతమ్‌లో స్కూలింగ్, బిల్డింగ్ బ్లాక్స్ అనే అంశంపై మండల విద్యాశాఖాధికారులు, వివిధ సంక్షేమశాఖాధికారులతో వర్క్‌షాపు నిర్వహించారు. డీఈవో పురుషోత్తం, సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎం.నాగిరెడ్డిలు సంయుక్తంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూఎస్ఎన్, గిరిజన, గ్రామీణ విద్యార్థులు, దూరవిద్యను సచివాలయ స్థాయి ప్రవేశాల కల్పనను అందుబాటులోకి తీసుకురావటం, సెమీ సీజనల్ హాస్టల్స్ తదితర అంశాలపై చర్చించి సూచనలు స్వీకరించారు. కార్యక్రమంలో డీవైఈవోలు గంగాధర్, సురేష్, సెక్టోరల్ అధికారులు బిక్షామోజెస్. వి.సత్యసాగర్, ఎం.జోత్స్న, ఐఈ కోఆర్డినేటర్ పి.శ్రీనివాసులరెడ్డి, సీఎంవో ఎం.చారులత, జీసీడీవో తదితరులుపాల్గొన్నారు.

నడింపల్లిలో ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ మెగామేళా


ఆయిల్‌పామ్ మొక్కను నాటుతున్న అనగాని శివప్రసాద్

చెరుకుపల్లి, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): వంటనూనెల స్వయం సమృద్ధి ధ్యేయంగా ఆయిల్‌పామ్ తోటలు పెంచుదామని ఉండవల్లి ఆగ్రోస్ జనరల్ మేనేజర్ హరికృష్ణ అన్నారు. గురువారం నడింపల్లిలో ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ మెగామేళా జరిగింది. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ గడిచిన 20 సంవత్సరాల్లో వివిధ ప్రభుత్వ పథకాలు అమలవుతున్న నేపథ్యంలో కూలీల పనిగంటలు, నాణ్యత బాగా తగ్గటం చూస్తున్నామన్నారు. దీనితో పాటు పట్టణీకరణ వల్ల కూలీలు వలసలు వెళ్లడంతో రైతులు కూలీల కొరతను ఎదుర్కొంటున్నారన్నారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో అతి తక్కువ కూలీల వినియోగంతో సుదీర్ఘకాలం పాటు సుస్థిరమైన అతి ఎక్కువ నికర ఆదాయాన్ని ఇచ్చే పంట ఆయిల్‌పామ్‌వైపు దేశంలోని రైతులంతా చూస్తున్నారన్నారు. ఆయిల్‌సాగు ద్వారా ఎకరానికి లక్ష నుంచి రూ.1,70 వేల వరకు నికర ఆదాయం పొందవచ్చన్నారు. అతి తక్కువ చీడపీడలు వచ్చే పంట అన్నారు. ఒకసారి నాటితే 25 నుంచి 30 సంవత్సరాల పాటు నిరంతర ఆదాయం వస్తుందన్నారు. ఆయిల్‌పామ్ నాటిన ఆరు సంవత్సరాల తర్వాత దీర్ఘకాలం అంతర పంటలు వేసుకోవచ్చు అన్నారు. ఈ మెగా మేళాలో అనగాని శివప్రసాద్ పాల్గొని ఆయిల్‌పామ్ మొక్కను నాటారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దివిరాంబాబు, మల్లాది రామకృష్ణ, కొడాలి తలపసాయి, రైతులు గోగినేని వెంకటసుబ్బారావు, పులికొండదలు, ఉండవల్లి ఆగ్రోస్ ఫీల్డ్ అసిస్టెంట్ గణేష్ పాల్గొన్నారు.

నూతన బార్ పాలసీని సద్వినియోగం చేసుకోండి

● ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా అధికారి డి.వెంకటేశ్వర్లు


సమావేశంలో మాట్లాడుతున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా అధికారి డి.వెంకటేశ్వర్లు

బాపట్ల, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం 2025-2028 సంవత్సరాలకు గాను నూతన బార్ పాలసీని తీసుకవచ్చిందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా అధికారి డి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఎక్సైజ్ జిల్లా కార్యాలయంలో గురువారం జిల్లాలోని బార్ లైసెన్స్ దారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో మొత్తం 17 బార్‌లు ఉన్నాయన్నారు. వీటికి సంవత్సరానికి 55లక్షల రూపాయలు లైసెన్స్‌ఫీజు నిర్ణయించారన్నారు. సదరు లైసెన్స్‌ఫీజు సంవత్సరంలో 6విడతలుగా చెల్లించుటకు ప్రభుత్వం వెసులుబాట కల్పించిందన్నారు. బార్ ఉదయం 10 నుంచి రాత్రి 12గంటల వరకు పని చేయవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని డ్రాలో పాల్గొనాలని ఆయన పాల్గొన్నారు. సమావేశంలో అధికారులు, లైసెన్సీదారులు పాల్గొన్నారు.

వ్యవసాయేతర పనులకు యూరియా వాడకంపై నిఘా ఉంచాలి

● జిల్లా వ్యవసాయాధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు

బాపట్ల, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): వ్యవసాయేతర అవసరాలకు యూరియా వినియోగించే వారిపై నిఘా ఉంచాలని జిల్లా వ్యవసాయాధికారి ఎం సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. యూరియా డైవర్షన్‌పై గురువారం అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా వ్యవసాయాధికారి అధ్యక్షత వహించి మాట్లాడుతూ వ్యవసాయానికి ఉపయోగించే యూరియాని వ్యవసాయేతర పనుల్లో ముఖ్యంగా కోళ్ళఫారం, మత్స్యఫారం, పశువుగడ్డి, రంగులతయారీ, నాటుసారా తయారీ వంటి పలురకాల ఉత్పత్తుల వినియోగంలో వాడుతున్నట్లు తెలిసిందన్నారు. ఇదిసరైన పద్ధతికాదు కాబట్టి వాటిపై నిఘా ఉంచాల్సి ఆవశ్యకత ఉందన్నారు. ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ జి.గంగాధర్‌గౌడ్ మాట్లాడుతూ వివిశాఖల సమన్వయంతో మండల కమిటీలను ఏర్పాటు చేసి వ్యవసాయేతర పనులకు యూరియా ఎక్కువైన వాడితే నిఘా ఉంచి నివేదికలను సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్‌శాఖాధికారి వెంకటేశ్వర్లు, ఉద్యానశాఖాధికారి, పశుసంవర్ధకశాఖాధికారి తదితరులు పాల్గొన్నారు.

పేదలను ఆదుకోవటం అభినందనీయం : ● ఇన్‌చార్జి ఎంపీడీవో

కర్లపాలెం, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి) : ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు పనుల్లేక ఇబ్బంది పడుతున్న పేదలకు తమవంతు సహాయంగా ఫ్రెండ్స్ ఆదర్శయూత్ ఆర్గనైజేషన్ సభ్యులు సహాయం చేయటం అభినందనీయమని ఇన్‌చార్జి ఎంపీడీవో అయినంపూడి శ్రీనివాసరావు అన్నారు. గురువారం కాలవకట్టపై ఉండటానికి కూడా సరైన నివాసాలు లేని గిరిజన కుటుంబాలకు ఫ్రెండ్స్ ఆదర్శయూత్ ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు శ్రీనివాసరావు చేతుల మీదగా అందజేశారు.

సీఎం సహాయ నిధి ఎల్‌వోసీ అందజేత


ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

అమృతలూరు, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్‌వోసీ బాధిత కుటుంబసభ్యులకు గురువారం అందజేశారు. మండల పరిధిలోని తురుమెళ్ల, మూల్పూరు గ్రామాలకు చెందిన పడమటి సామ్రాజ్యం, గొరికపూడి రంగమ్మలు అనారోగ్యంతో వైద్యశాలలో చికిత్స నిమిత్తం చేరారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ద్వారా సీఎం సహాయ నిధికి అర్జీలు అందజేశారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ నుంచి లెటర్ ఆఫ్ క్రెడిట్ రూపంలో సామ్రాజ్యంకు రూ.2లక్షలు మంజూరు చేశారు. ఈ చెక్కులను ఆమె కుటుంబసభ్యులకు గుంటూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేశారు.

మహనీయుల త్యాగఫలితమే స్వాతంత్ర్యం


నగరం సెంటర్లో జాతీయజెండాలతో మానవహారంగా ఏర్పడిన నగరం ఎస్వీఆర్ఎం కళాశాల విద్యార్థులు

నగరం, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ఎందరో సమరయోధుల పోరాట ఫలితమే మనకు స్వాతంత్ర్యమని నగరం ఎస్వీ ఆర్ఎం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చియ్యచౌదరి అన్నారు. గురువారం నగరం సెంటర్లో విద్యార్థులు జాతీయ జెండాలతో మానవహారంగా ఏర్పడి హర్‌ఘర్ తిరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల హృదయాల్లో దేశభక్తి భావాలను ప్రేరేపించటం వల్ల దేశనిర్మాణంపై నిబద్ధతకు స్వరూపాలుగా మారుస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు, ఎన్‌సీసీ ఆఫీసర్ సాంబమూర్తి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ శివయ్య, ప్రసన్నబాబు, సురేష్‌బాబు, ప్రకాష్‌బాబు, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రాలకు పాఠశాలల పరిశీలన

భట్టిప్రోలు(కొల్లూరు), ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): కృష్ణానదికి వరద నేపథ్యంలో లంక గ్రామాల్లోని ప్రజల కోసం పునరావాస కేంద్రాల ఏర్పాటుకు పాఠశాలలను తహసీల్దార్ శ్రీనివాసరావు గురువారం పరిశీలన చేశారు. భట్టిప్రోలులోని టీఎం రావు ఉన్నత పాఠశాలతో పాటు విశ్వశాంతి ఇంగ్లిష్ మీడియం విద్యా సంస్థను పరిశీలించి పునరావాస కేంద్రాల ఏర్పాటుకు అనువుగా ఉంటాయని గుర్తించాన్నారు. ఈ కేంద్రాల్లో వరద బాధితులకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ పి.శివరామకృష్ణ, వీఆర్వోలు పాల్గొన్నారు.

మొదటి పంట చేజారింది.. రైతుల ఆందోళన

చుండూరు, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): కుండపోత వర్షానికి మొదటి పంట చేజారినట్లేనని మండల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల నుంచి పంట భూముల్లో నీటి నిల్వలు తగ్గలేదు. కాల్వలో ఎగువ నుంచి ఉధృతంగా వస్తున్న వరద నీటి తాకిడికి మరో 3, 4 రోజుల పాటు పొలాల్లో చేరిన వర్షపు నీరు బయటకు మళ్లే పరిస్థితి కనిపించడం లేదు. దీనితో వేసిన వెదసాగు నీటిలోనే కుళ్లిపోతుంది. మెరక భూముల్లో వెద కొంత మేర బతికినా దిగుబడి నామమాత్రమే ఇది కూలీ ఖర్చులకు కూడా రాదు. సాగు ఖర్చులు, కౌలు, రైతు, కౌలుదారు నష్టపడినట్లేని ఇక రబీ సాగు పైనే ఆశలు అని రైతులు అంటున్నారు.

మునేరులో పడి వ్యక్తి మృతి

పెనుగంచిప్రోలు, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): పెనుగంచిప్రోలు మునేరు వద్ద స్నానం కోసం వెళ్లి బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఆరేపల్లి పంచాయతీలోని వాకావారిపాలెంనకు చెందిన వాకా శ్రీనివాసరావు (55) గురువారం మృతి చెందాడు. ఎస్ఐ ఎంఎస్‌కే అర్జున్ తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. వాకావారిపాలెంనకు చెందిన వాకా శ్రీనివాసరావు అనే వ్యక్తి శ్రీలక్ష్మీ తిరుపతమ్మ దర్శనం కోసం నాలుగు రోజుల క్రితం పెనుగంచిప్రోలు వచ్చాడు. తెల్లవారు జామున స్నానం కోసం దిగిన శ్రీనివాసరావు మునేరులో పడి మృతి చెందాడు. విషయం గమనించిన ఆ ప్రాంతవాసులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ అర్జున్ సిబ్బందితో శ్రీనివాసరావు మృతదేహాన్ని బయటకు తీసి మృతుడి జేబులో ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడి కుమారుడు సాయంత్రం పెనుగంచిప్రోలు వచ్చి తన తండ్రి మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని పోలీసులకు స్టేట్‌మెంట్ ఇచ్చాడు. శ్రీనివాసరావు మృతదేహాన్ని జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

కోలాహలంగా రైతుల ర్యాలీ


ఐదు మండలాల నుంచి వేమూరుకు చేరుకున్న రైతుల ట్రాక్టర్ల ర్యాలీ

వేమూరు, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుంటూ రైతుల సంక్షేమాన్ని ఆకాంక్షించి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు ఆర్థిక సాయం అందించిన సందర్భాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన రైతులు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పిలుపు మేరకు గురువారం పెద్దఎత్తున అన్నదాత సుఖీభవ ఘన విజయపు ర్యాలీ కోలాహలంగా నిర్వహించారు. కూటమికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ నిర్వహించిన ర్యాలీ వేమూరు మండలానికి సంబంధించి జంపని నుంచి భట్టిప్రోలు, కొల్లూరు, అమృతలూరు, చుండూరు మండలాల నుంచి దాదాపు వెయ్యి ద్విచక్ర వాహనాలు 500 ట్రాక్టర్ల ద్వారా రైతులు వేమూరుకు ఉత్సాహంగా తరలివచ్చారు. కూటమి శ్రేణులతో పాటు రైతులు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొనడంతో పాటు సభకు హాజరయ్యారు.

150 ట్రాక్టర్లతో ర్యాలీగా తరలి వెళ్లిన టీడీపీ శ్రేణులు


ట్రాక్టర్లతో విజయోత్సవ సభకు బయలుదేరిన టీడీపీ నాయకులు

కొల్లూరు, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): 150 ట్రాక్టర్లతో వేమూరులో జరిగే విజయోత్సవ సభకు టీడీపీ శ్రేణులు ర్యాలీగా తరలివెళ్లారు. గురువారం కొల్లూరులోని టీడీపీ కార్యాలయం నుంచి పార్టీ మండల అధ్యక్షుడు ఝైనేని మురళీకృష్ణ ఆధ్వర్యంలో వేమూరులో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు నిర్వహిస్తున్న అన్నదాత సుఖీభవ విజయోత్సవ సభకు మండల గ్రామాల నుంచి 150 ట్రాక్టర్లతో తరలి వచ్చిన రైతులతో ఝైనేని తరలివెళ్లారు. ర్యాలీని పార్టీ కార్యాలయం నుంచి లాకు సెంటర్లోని వినాయకుని గుడి మీదుగా బస్టాండ్ సెంటర్ నుంచి వేమూరు ఎన్టీఆర్ పురవేదిక వరకు నిర్వహించారు. కార్యక్రమంలో డీసీ చైర్మన్ యలవర్తి కోటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు మేకా దివాకర్, కోగంటి హరిప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ కుటుంబరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, సుంకర శ్రీను, వేములపల్లి మోహనకృష్ణ, గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూరేపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం



సూరేపల్లి పీఏసీఎస్ కమిటీ సభ్యులను సత్కరించిన టీడీపీ నాయకులు


భట్టిప్రోలు(కొల్లూరు), ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం గురువారం నిర్వహించారు. సూరేపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడిగా గోవర్ధనగిరి సుధాకర్, డైరెక్టర్లుగా వేజండ్ల సోమశేఖర్, తాతా పోతురాజులను నియమించారు. వారితో పీఏసీఎస్ ప్రత్యేక అధికారి ప్రమాణ స్వీకారం చేయించి బాధ్యతలు అప్పగించారు. తమ నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబుకు ఈ సందర్భంగా అధ్యక్షుడు, డైరెక్టర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సూరేపల్లి, కోనేటిపురం, పల్లెకోన, రాచూరు, టీడీపీ నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్త్రీ శక్తి పథకం జిల్లా కేంద్రంలో ప్రారంభించాలి

● బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు విన్నకోట సత్యప్రసాద్

బాపట్ల, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): బాపట్ల జిల్లా కేంద్రంలోని స్త్రీశక్తి పథకం ప్రారంభించాలని బాపట్ల బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు విన్నకోట సత్యప్రసాద్ కోరారు. ఈ విషయమై గురువారం ఆయన మాట్లాడుతూ ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మలు దీనిపై చొరవ తీసుకొని జిల్లా కేంద్రానికి ప్రాముఖతనిచ్చి ఇక్కడే ప్రారంభించాలన్నారు. బాపట్ల కేంద్రంగానే జిల్లా కొనసాగాలన్నారు. ఈ విషయంలో ఎటువంటి పునరాలోచనకు ప్రభుత్వంకాని, జిల్లాల పునర్విభజనపై ఏర్పాటైన మంత్రుల కమిటీ కాని అవకాశం ఇవ్వకూడదని కోరారు. బాపట్లలో ఉన్న అన్ని సంస్థలు, అసోసియేషన్‌లు, విద్యావంతులు, మేధావులు రాజకీయ పార్టీలు కలిసి మంత్రుల కమిటీకి జిల్లా కేంద్రం కొనసాగించాల్సిన అవసరం గురించి వినతిపత్రం అందజేయాలన్నారు. దీనికి న్యాయవాద మిత్రబృందం ముందుంటుంటన్నారు.











దొండ పందిరిని ముంచెత్తిన వరద నీరు, పోతార్లంక వద్ద వరద నీటిలో చిక్కుకున్న బీర తోట, కంద పంటలో చేరిన వరద నీరు

వరదకు.. లంకలు విలవిల

● ఉధృతంగా కృష్ణానది ప్రవాహం.. ● పల్లపు ప్రాంతాలను ముంచెత్తుతున్న వైనం.. మునిగిన వాణిజ్య పంటలు, ఇటుక బట్టీలు ● కొల్లూరు కరకట్టను తాకిన వరద ప్రవాహం.. గంట గంటకు పెరుగుతున్న వరద

కొల్లూరు, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : కృష్ణానదిలో వరద ఉధృతి పెరుగుతూ లోతట్టు ప్రాంతాలను వరద నీరు ముంచెత్తుతోంది. కొల్లూరు మండలంలోని చింతల్లంక, పోతార్లంక గ్రామాల వద్ద లోతట్టు ప్రాంతాల్లోని వాణిజ్య పంటలు అరటి, కంద, పసుపు, కూరగాయ తోటలు వరద ముంపునకు గురయ్యాయి. అరవింద వారధి ఎగువన ఉన్న గండిలో నుంచి వరద నీరు పెసర్లంక గ్రామాన్ని చుట్టుముట్టి గోతులను ముంచెత్తుతూ కొల్లూరు కరకట్టను తాకింది. పోతార్లంక, గాజుల్లంక మధ్యలో నదీ అంచులు కోతకు గురై వరద నీరు ఆ గండ్లలో నుంచి పల్లపు ప్రాంతాలను ముంచెత్తింది. గాజుల్లంక, పోతార్లంక, పెసర్లంక, కొల్లూరు గ్రామాల పరిధిలో ఉన్న ఇటుక బట్టీలన్నీ వరద నీటిలో చిక్కుకున్నాయి. గురువారం ఉదయం 4.50 లక్షల క్యూసెక్కులకు పైగా వరద నీటిని దిగువకు విడుదల చేశారు. గంట గంటకు వరద నీరు పెరుగుతూ సాయంత్రం సమయానికి 5.65 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడంతో కొల్లూరు కరకట్ట దిగువన ఆవులవారిపాలెం శివారులో రోడ్లపై ప్రవహించే విధంగా వరద నీరు పోటెత్తింది. 6 లక్షల క్యూసెక్కులకు పైగా వరద నీరు వస్తే లంక గ్రామాల్లో రోడ్లపై వరద నీరు ప్రవహించి లంక గ్రామాల రాకపోకలకు అంతరాయం ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఎగువ నుంచి ఎంత వరద నీరు దిగువకు వస్తుందో చెప్పలేని పరిస్థితి నెలకొందని వచ్చిన నీటిని వచ్చినట్లుగానే ప్రకాశం బ్యారేజీ నుంచి విడుదల చేస్తున్నట్లుగా అధికారులు చెబుతున్నారు. వరద ఉధృతి మరింత పెరిగితే లంక గ్రామాల్లోని ప్రజలను ఏ క్షణమైన ఖాళీ చేసేందుకు యంత్రాంగం సమాయత్తమైంది. పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు. రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి, కొల్లూరు తహసీల్దార్ కార్యాలయంలో మకాం వేసి వరద పరిస్థితిపై ఎప్పటికప్పుడు అధికారులను సమీక్షిస్తూ ముందస్తు చర్యలకు సిద్ధమవుతున్నారు.



ముంపు బారిన అరటి తోట



కొల్లూరు వద్ద వరద నీటిలో ఇటుక బట్టీలు

రైతులందర్నీ ఆదుకుంటాం

● నాలుగు నెలల్లో కురవాల్సిన వర్షాలు ఒక్కరాత్రిలోనే ● నష్టపోయిన రైతుల బాధలు మనస్సును కలిచివేశాయి ● నీరు తగ్గాక వ్యవసాయాధికారులు నష్టం అంచనా వేస్తారు ● తెనాలి డివిజన్‌లో పంట నష్టం పరిశీలించిన మంత్రి మనోహర్



నీటమునిగిన పంటపొలాలను పరిశీలిస్తున్న మంత్రి మనోహర్

తెనాలి రూరల్, ఆగస్టు14(ఆంధ్రజ్యోతి): నాలుగు నెలల పాటు కురవాల్సిన వర్షం నాలుగు గంటల్లో కువడం వల్లనే పంటలు మునిపోయి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంటలు నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం తరుపున ఆదుకుంటాం.ఎవ్వరూ అధైర్యపడవద్దు. అన్నదాత కష్టం తెలిసిన ప్రభుత్వం మనదని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. గురువారం తెనాలి నియోజవర్గంలో ముంపుకు గురై పంటలు నష్టపోయిన రైతులను మంత్రి మనోహర్ అధికారులతో కలిసి పరామర్శించారు. పంటలు నీటమునిగి చెరువులను తలపిస్తున్న తీరును గమనించి రైతులతో మాట్లాడారు. ఇప్పటికే మూడు సార్లు వెద పద్ధతిలో నాట్లు వేశామని ఒక్కోసారి వెద పెట్టడానికి దాదాపుగా రూ.15వేల వంతున ఖర్చు చేశామని తెలిపారు. భారీ వర్షానికి పంటలన్నీ మునిగిపోయి నీరు బటయకు వెళ్లే దారిలేక నష్టం వాటిల్లిందని ఆదుకోవాలని కోరారు. మంత్రి మనోహర్ మాట్లాడుతూ, వర్షం పూర్తిగా తగ్గిన తరువాత వ్యవసాయశాఖ అధికారులు పర్యటించి నష్టం అంచనావేస్తారని తెలిపారు. తప్పనిసరిగా నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించేలా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందన్నారు. వాణిజ్యపంటలపై కూడా నష్టం అంచనావేస్తున్నామన్నారు. కొందరు కౌలు రైతులు తిరిగి వెద పెట్టుకునేందుకు విత్తనాలు అడిగారని వాటిని అందించేలా చూస్తానని వివరించారు.

అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి

ప్రకాశం బ్యారేజ్ రెండో ప్రమాద హెచ్చరిక నేపథ్యంలో కొల్లిపర మండలం లంక గ్రామాల్లో వరద నీటి తాకిడికి ఆస్తి, ప్రాణ నష్టం కలుగకుండా తీసుకోవల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికార యంత్రాంగాన్ని మంత్రి మనోహర్ అప్రమత్తం చేశారు. వరద నీటి ప్రవాహాన్ని ముందుగా అంచనా వేయాలన్నారు. ముంపు ప్రాంతాల ప్రజల కోసం ముందస్తుగా రెండు బోట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా బియ్యం, నూనె, గ్యాస్, ఇతర నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంచాలన్నారు.

గాంధీజీ.. గుర్తులు

● స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్ముడి పర్యటనలు



పొన్నూరు పట్టణంలో నిర్మించిన గాంధీజీ ఆలయం

బ్రిటీష్ వారి కబంధ హస్తాల్లో చిక్కుకుని విలవిలలాడిన ఎందరో గాంధీజీ స్ఫూర్తితో స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములయ్యారు. ఎందరో ఆస్తులను త్యాగం చేయగా.. పలువురు సంతానాన్ని కూడా వదులుకుని స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించారు. ఈ క్రమంలో గాంధీజీ ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. గాంధీజీతో నడిచిన ఎందరో నేతలు ఆయా ప్రాంతాలకు ప్రత్యేకతను తీసుకువచ్చారు. స్వాత్రంత్ర్య దినోత్సవం సందర్భంగా నాటి గాంధీజీ గుర్తులు ఆంధ్రజ్యోతి పాఠకుల కోసం..

పొన్నూరులో.. గాంధీజీకి గుడి

పొన్నూరుటౌన్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): దేశ స్వాతంత్ర సంగ్రామంలో పొన్నూరు ప్రాంతానికి ప్రత్యేక స్థానం ఉంది. నిడుబ్రోలుకు చెందిన ఆచార్య ఎన్జీరంగా మహాత్మా గాంధీ సమకాలికుడిగా ఆయన అనుచరుడిగా గుర్తింపు పొందారు. ఆచార్య ఎన్జీరంగా సతీమణి భారతీదేవి కూడా స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొన్నారు. వీరు సంతానాన్ని సైతం వద్దనుకుని స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారు. పొన్నూరుకి చెందిన చేనేత ఉద్యమనేత ప్రగడ కోటయ్య ఆచార్య ఎన్జీరంగా, మహాత్మా గాంధీల వెంట నడిచి అనేకమార్లు ఆంగ్లేయుల నిర్బంధాన్ని ఎదుర్కొన్నారు. పొన్నూరు మండలం తాళ్లపాలెం గ్రామానికి చెందిన ఆయుర్వేద వైద్యుడు జీయర్ దాస్ మహాత్మా గాంధీ ప్రియ శిష్యుడుగా పేరుపొందారు. ఎన్జీరంగా, జీయర్ దాసుల విజ్ఞప్తి మేరకు గాంధీ నిడుబ్రోలు రైల్వే స్టేషన్లో దిగి పాదయాత్రగా తాళ్లపాలెం చేరుకుని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుతం ఆ మార్గం గాంధీ మార్గంగా వినతికెక్కింది. గాంధీజీ పర్యటనకు గుర్తుగా గ్రామంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసి నేటికీ స్మరించుకుంటున్నారు. స్వాతంత్ర సమరయోధుడు అదరాపురపు శేషగిరిరావు గాంధీజీకి పొన్నూరులోని భావనారాయణ స్వామి ఆలయ సమీపంలో 1955లో గుడిని నిర్మించారు.



తాళ్లపాలెం గ్రామానికి వెళ్లే గాంధీ మార్గం

ఉద్యమానికి ఊపిరిలూదిన నల్లూరు

రేపల్లె: రేపల్లె మండలం నల్లూరు గ్రామం స్వాతంత్ర పోరాటానికి ఊపిరిలూదింది. గ్రామస్థుల స్ఫూర్తిని మెచ్చిన మహాత్మాగాంధీ గ్రామంలో పర్యటించారు. ఈ సమయంలో నల్లూరు వాసులు తమ దేహాలపై ఉన్న అభరణాలను గాంధీకి విరాళంగా అందించారు. స్వాతంత్ర్యపోరాటంలో ఒకరి భావాలు ఒకరు అర్థం చేసుకోవాలంటే అందరికీ ఒకే భాష ఉండాలని నేతలు గుర్తించి గ్రామస్థులకు తెనాలికి చెందిన వెంకటప్పయ్య హిందీతోపాటు ఉద్యమ తరగతులు నిర్వహించారు. ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్తు బహిష్కరణ, ఇలా అనేక ఉద్యమాలు ఆనాడు సాగించారు. 1934 జనవరి 18న గాంధీ స్థూపం నిర్మించారు. అది నాటి త్యాగాలకు జ్ఞాపక చిహ్నంగా నిలిచింది.



నాడు ఉద్యమకారులు నల్లూరులో నిర్మించిన గాంధీ స్థూపం



పేటేరులో స్వాతంత్ర్య సమర యోధుల గుర్తుగా ఏర్పాటు చేసిన స్థూపం

పేటేరులో నడియాడిన గాంధీజీ

రేపల్లె: రేపల్లె మండలం పేటేరు గ్రామంలో గాంధీ 1943లో ఆంధ్రరత్న గోపాలకృష్ణయ్య గ్రంధాలయంలో బసచేసి ఉద్యమకారులను చైతన్య పరిచారు. ఉద్యమాలకు ఊపిరిగా ఉన్న పేటేరు గ్రామంలో 28 మంది స్వాతంత్ర్య, ఉప్పు సత్యాగ్రహంలో కీలక పాత్ర పోషించి జైలు జీవితాన్ని గడిపారు. గాంధీజీ నడియాడిన ప్రాంతంలో గుర్తుగా 1955లో విగ్రహాన్ని నిర్మించారు. నల్లూరుపాలెం గ్రామాన్ని కూడా గాంధీజీ సందర్శించారు. దీనికి గుర్తుగా 1946లో గ్రామ నడిబొడ్డులో గాంధీజీ విగ్రహాన్ని నెలకొల్పారు.



పేటేరులో గాంధీజీ బస చేసిన భవనం

రెంటచింతలలో గాంధీ బహిరంగ సభ



మహాత్మాగాంధీ బహిరంగ సభ ఏర్పాటు చేసిన వైఆర్ఎస్ హైస్కూల్

రెంటచింతల: జాతిపిత మహాత్మాగాంధీ రెంటచింతలలో 95 ఏళ్ల క్రితం ఏప్రిల్ 21, 1929న పర్యటించారు. ఉప్పున త్యాగ్రహం ప్రారంభానికి ముందు గాంధీ వైఆర్ఎస్ హైస్కూల్ ప్రాంగణానికి వచ్చి భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. నాళం మట్టపల్లి, పెరుమాళ్ల శాయన్న, దుగ్గరాజు నరసింహయ్య, ఏచూరి వెంకయ్య, గుండా వెంకటరత్నం, కట్టమూరి సంజీవయ్యలు చీరాల వెళ్లి దుగ్గిరాల గోపాలకృష్ణయ్యను కలిసి మహాత్ముడ్ని రెంటచింతలకు వచ్చేలా ఒప్పించాలని కోరారు. సదరు నేతలు బందర్‌లో ఉన్న గాంధీని కలిసి రెంటచింతలకు వచ్చేలా చేశారు. పాఠశాల ప్రాంగణంలో తాటాకు పందిళ్లు వేసి 800 పై చిలుకు రాట్నాలు వేశారు. జలియన్‌వాలాబాగ్ ఘటనలో తీవ్రంగా గాయపడిన పంజాబ్‌కేసరి లాలాలజిపతిరాయ్ పేరున రెంటచింతలలో అదేరోజున ఎలిమెంటరీ పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరగా అందుకు అంగీకరించిన గ్రామ పెద్దలు ఎల్ఎల్ఆర్ స్కూల్‌ను ఏర్పాటు చేశారు. ఇప్పటికీ ఆ పాఠశాల కొనసాగుతూనే ఉంది.

గాంధీ నాటిన మొక్కకు 92 ఏళ్లు



కావూరు వినయాశ్రమంలో పెరిగిన గాంధీ నాటిన అశ్వద్ధ వృక్షం



కావూరు వినయాశ్రమంలో 23-12-1933న అశ్వద్ధమొక్క నాటుతున్న గాంధీ

రేపల్లె, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): చెరుకుపల్లి మండలం కావూరు గ్రామానికి చెందిన తుమ్మల బసవయ్య, దుర్గాంబ దంపతులు మహాత్మాగాంధీ స్ఫూర్తితో 50 ఎకరాల భూమిని వి నయాశ్రమం స్థాపనకు ఇచ్చారు. 1933లో ఇక్కడకు వచ్చిన గాంధీజీ అశ్వద్ధ వృక్షాన్ని నాటారు. ఈ మొక్కకు ప్రస్తుతం 92 ఏళ్లు. వినయాశ్రమం ప్రారంభించి రాజకీయ పాఠశాలకు తెరతీశారు.

స్త్రీ శక్తికి.. సిద్ధం

(7వ పేజీ తరువాయి)

అవగాహన కల్పించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఫ్లెక్సీల రూపంలో డిస్‌ప్లే చేశారు. మహిళల ఉచిత ప్రయాణానికి పల్నాడు జిల్లాలో 399 బస్సులను ఆర్టీసీ సిద్ధం చేసింది. చీరాల బస్టాండ్ వేదికగా శుక్రవారం సాయంత్రం స్త్రీశక్తి పథకాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించనున్నారు. జిల్లా వ్యాప్తంగా 87 రూట్లలో ఆర్టీసీ సర్వీసులు నడుస్తుండగా, 90 శాతం రూట్లలో స్త్రీశక్తి పథకం అమలుకానుంది.

రద్దీ దృష్ట్యా భద్రతపై ప్రత్యేక శ్రద్ధ..

శుక్రవారం నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలవుతున్న దృష్ట్యా భద్రతపై ఆర్టీసీ ప్రత్యేక శ్రద్ధ పెట్టనున్నది. గతంతో పోలిస్తే బస్సుల్లో ప్రయాణించే మహిళల సంఖ్యలో దాదాపు 25 శాతం పెరుగుదల నమోదు కానుందనే అంచనాలు ఉన్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని అటు బస్సుల్లో, ఇటు డిపోలు, బస్టాండ్ ప్రాంగణాల్లో కూడా పెరిగే రద్దీని సమర్థంగా నిర్వహించడానికి సిబ్బందికి ఇప్పటికే కొన్ని సూచనలు చేసినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. మహిళల భద్రతతో పాటు వారితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి చెబుతున్నారు. ఆరంభంలో అవగాహన లేక అనుమతి లేని బస్సుల్లో కూడా మహిళలు ఎక్కే అవకాశం ఉందని, సంయమనంతో ఉండి వారికి సమాధానం చెప్పాలని ప్రభుత్వం సిబ్బందికి సూచిస్తోంది.

ఉచిత ప్రయాణం వర్తించే బస్సులు..

స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆర్టీసీలో ఐదు రకాల బస్సులకు మహిళలకు ఉచిత ప్రయాణం వర్తించేలా ప్రభుత్వం ఇప్పటికే జీవో జారీ చేసింది. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు బస్సుల్లో మహిళల రద్దీ 20 నుంచి 30 శాతం మేరా పెరిగే అవకాశం ఉందని ఆ మేరకు ఏర్పాట్లు చేశారు. పల్లెవెలుగు బస్సుల్లో ఫుట్ బోర్డు విస్తరణ, లోపల నిల్చొన్న మహిళలు పట్టుకునేలా హ్యాండిల్ స్లింగ్స్, అత్యవసర ద్వారం వంటి ఏర్పాట్లు చేశారు.






అమరావతిలో నిర్మించే బసవ తారకం కేన్సర్ ఆసుపత్రి నమూనా

అత్యాధునికంగా బసవ తారకం ఆసుపత్రి

గుంటూరు మెడికల్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్‌లో పాతికేళ్లుగా క్యాన్సర్ సంరక్షణలో విశ్వసనీయమైన పేరుగాంచిన బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, తన ప్రయాణంలో సరి కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. విభజిత ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని తుళ్లూరు సమీపంలో బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ కొత్త క్యాన్సర్ కేర్ క్యాంపస్ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కాపిటల్ రీజియన్ అమరావతిలోని తుళ్లూరులో పదేళ్ల కిందట గత టీడీపీ ప్రభుత్వం 15 ఎకరాల స్థలం కేటాయించింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆసుపత్రి నిర్మాణ పనులు ఏమాత్రం ముందుకు సాగలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రావడంతో ఎట్టకేలకు కేన్సర్ ఆసుపత్రి నిర్మాణం ప్రారంభమైంది. ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి చిత్రాలు గురువారం బయటకు వచ్చాయి.

గుంటూరు రైల్వే డివిజన్... సెక్యూరిటీ కమిషనర్‌కి రాష్ట్రపతి పతకం



గుంటూరు, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): గుంటూరు రైల్వే డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ జీ మధుసూదనరావుకు ప్రతిష్ఠాత్మకమైన రాష్ట్రపతి పోలీసు పతకం వరించింది. గురువారం కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డుని ప్రకటించింది. 1989లో ఆర్‌పీఎఫ్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా మధుసూదనరావు విధుల్లో చేరారు. గత 36 సంవత్సరాలుగా ఆయన చేసిన కృషి, చూపిన ధైర్యసాహసాలకు కేంద్రం ఈ ప్రతిష్ఠాత్మకమైన రాష్ట్రపతి పతకాన్ని ప్రకటించింది. అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్‌గా పదోన్నతిపై ఆయన 2014 నుంచి 2025 వరకు రైల్వేబోర్డు, రైల్ వీల్ ఫ్యాక్టరీ, మౌలాలి, విజయవాడ డివిజన్లలో విధులు నిర్వహించారు. గత నెల 23వ తేదీన డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్‌గా ఆయన ఉద్యోగోన్నతి పొందారు. 2016లో ఇండియన్ పోలీసు మెడల్, 2014లో జీఎం మెడల్, ఐదు పీసీఎస్‌సీ అవార్డులు, 16 డీఆర్ఎం అవార్డులను ఆయన గతంలో అందుకొన్నారు. ఆయన్ను డీఆర్ఎం సుధేష్ణ సేన్, ఏడీఆర్ఎం రమేష్, ఇతర అధికారులు అభినందించారు.

భారీ వర్షం.. నష్టం.. కష్టం

(7వ పేజీ తరువాయి)

నీరు ప్రవహించడంతో రాకపోలకు అంతరాయం ఏర్పడింది. క్రోసూరు మండలంలోని దొడ్లేరులో గృహాల్లోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. అమరావతి మండలంలో నరుకుళ్లపాడు, ఎండ్రాయి వాగుల వెంబడి వరదనీరు భారీగా ప్రవహిస్తుంది. వరద ప్రభావంతో నరుకుళ్లపాడు వద్ద అమరావతి గుంటూరు రహదారి పక్కన మట్టి కొతపడింది. వరదనీటిలో ఉన్న మొక్కలు నల్లబడుతూ మొక్కలు ఎండిపోయే పరిస్థితి నెలకుంది. తుంగభద్ర, కొల్లిమర్ల డ్రైయిన్‌తో పాటు చేబ్రోలు మండలంలోని గుంటూరు నల్లడ్రెయిన్ ఉధృతి రెండో రోజు కూడా కొనసాగింది. డ్రెయిన్‌పై నుంచి వచ్చే వరద నీటితో పొన్నూరు, చేబ్రోలు మండలాల్లోని వరి పొలాల్లోని వాన నీరు బయటకు వెళ్లే అవకాశం లేకుండా పోయింది. తాడికొండ మండలంలో భారీ వర్షానికి 11,461 ఎకరాల్లో పంటలు నీటమునిగినట్లు వ్యవసాయశాఖ అధికారులు నివేదికలు సిద్ధం చేశారు. గురువారం కూడా కొండవీటి వాగు, ఎర్రవాగు ఉధృతంగా ప్రవహించాయి.

వెద వెతలు

గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో తొలుత వర్షాభావ పరిస్థితుల్లో ఖరీఫ్‌లో వరి సాగు విషయంలో అధికశాతం రైతులు వెద పద్ధతి వైపే మొగ్గు చూపారు. ఎకరానికి రూ.పది వేల వరకు ఖర్చు చేశారు. గత నెలలో, ప్రస్తుతం కురిసిన భారీ వర్షాల ధాటికి వరి నష్టపోయినట్లు రైతులు వాపోతున్నారు. పెట్టిన పెట్టుబడి మొత్తం వర్షార్పణమైనట్లేనని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. వరిపైరు లేత దశలో ఉందని ఇప్పటికే 48 గంటల నుంచి నీళ్లలోనే ఉందని, అది కుళ్లిపోవడం ఖాయమని, పెట్టిన పెట్టుబడి అంతా నష్టపోవడమేననే రైతులు వాపోతున్నారు. వరుణుడు గురువారం శాంతించినా రెండు రోజుల నుంచి పైర్లు ముంపులోనే ఉండడంపై రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూర్తిస్థాయిలో నష్టం తేలడానికి మరో రెండు రోజుల సమయం పడుతుందని వ్యవసాయశాఖ చెబుతోంది. పొలాల్లో నిలిచిన నీళ్లను బయటకు పంపడానికి ఉన్న అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నామని, రైతులకు కూడా ఈ విషయంలో ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు.

బాపట్ల జిల్లాలో 16,309 హెక్టార్లు ముంపు

గురువారం బాపట్ల జిల్లా వ్యాప్తంగా 13 మీమీ. సగటు వర్షపాతం కురవగా అత్యధికంగా కారంచేడు మండలంలో 23 మీమీ. వర్షం కురిసింది. వర్షాల ధాటికి జిల్లా వ్యాప్తంగా ముంపు బారిన పడిన పైర్ల విస్తీర్ణంపై వ్యవసాయశాఖ ప్రాథమిక అంచనాలు రూపొందించింది. 9 మండలాల పరిధిలోని 69 గ్రామాలపై కుండపోత వర్షాల ప్రభావం ఉన్నట్లు తేల్చారు. వరి 16,197, వేరుశనగ 112 హెక్టార్లలో ముంపునకు గురికాగా 21,108 మంది రైతులపై ప్రభావం చూపినట్లు అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. ఇవి ప్రాథమిక అంచనాలేనని, పొలాల్లో వరద తగ్గుముఖం పట్టాక కచ్చితత్వంతో కూడిన గణన ఉంటుందని అధికారులు తెలిపారు.

నకరికల్లులో అత్యధికంగా 90.8 మీమీ..

పల్నాడు జిల్లాలోని నకరికల్లు మండలంలో అత్యధికంగా 90.8 మీమీ వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ గురువారం వెల్లడించింది. వెల్దుర్తి మండలంలో 84, కారంపూడి 82.6, రాజుపాలెం 77.2, పిడుగురాళ్ల 56.8, సత్తెనపల్లి 54.8, అమరావతి 50.8, పెదకూరపాడు 50.2 దాచేపల్లి 45.2, అచ్చంపేట 43.2, నరసరావుపేట 40.2, మాచర్ల 38, గురజాల 38.8, ఈపూరు 37.2, దుర్గి 26.8, బొల్లాపల్లి 30.8, వినుకొండ 23.8, నూజెండ్ల 22.8, శావల్యాపురం 23.6, రొంపిచర్ల 18.2, ముప్పాళ్ల 38.6, నాదెండ్ల 20.2, చిలకలూరిపేట 18.4, యడ్లపాడు మండలాల్లో 22.2 మీమీ వర్షపాతం నమోదైంది.



మువ్వన్నెల్లో.. ఎయిమ్స్

శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగరి ఎయిమ్స్ ఆస్పత్రి భవనాలను మువ్వన్నెల విద్యుద్దీప కాంతులతో శోభాయమానంగా అలంకరించారు. మూడు రంగుల్లో వెలుగులీనుతున్న ఎయిమ్స్ భవనాలు సందర్శకులను కట్టిపడేస్తున్నాయి. - ఆంధ్రజ్యోతి, మంగళగిరి



18నుంచి విద్యార్థులకు దివ్యాంగ నిర్ధారణ పరీక్షలు

ఒంగోలు విద్య, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని దివ్యాంగ విద్యార్థులకు ఈనెల 18నుంచి నియోజకవర్గ స్థాయిలో దివ్యాంగ నిర్ధారణ శిబిరాలు నిర్వహించనున్నట్లు డీఈవో కిరణ్‌కుమార్ తెలిపారు. 18న సంతనూతలపాడు, 18న వైపాలెం, 20న దర్శి, 21న ఒంగోలు, 22న కొండపి, 23న మార్కాపురం, 25న గిద్దలూరు, 26న కనిగిరిలో ఈ శిబిరాలు జరుగుతాయని తెలిపారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మునిసిపల్, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న 6నుంచి 17 సంవత్సరాలు ఉన్న దివ్యాంగ విద్యార్థులు ఈ శిబిరాలకు హాజరయ్యేందుకు అర్హులని పేర్కొన్నారు. స్పెషలిస్టు డాక్టర్లు విద్యార్థులకు సంబంధించిన వైకల్యాన్ని నిర్ధారణ చేసి వివిధ రకాల ఉపకరణాలు అందించనున్నట్లు తెలిపారు.

నటుడు గిరిబాబుకు నాగభైరవ ఆత్మీయ పురస్కారం

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : సినీనటుడు, నిర్మాత, దర్శకుడు గిరిబాబుకు ఈనెల 17వ తేదీన నాగభైరవ ఆత్మీయ పురస్కారాన్ని ప్రదానం చేస్తున్నట్లు సాహిత్య పీఠం అధ్యక్షుడు నాగభైరవ ఆదినారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఒంగోలులోని రెడ్ క్రాస్‌భవన్‌లో జరిగే ఈ ప్రధానోత్సవ సభలో కేకేఎల్ స్వామికి నాగభైరవ కళా పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లూరి వెంకటేశ్వర్లు(అన్న), మాజీ ఎమ్మెల్యే ఈదర హరిబాబు, వీరవల్లి సుబ్బారావు, బెజవాడ వెంకట్రావు, కుర్రా ప్రసాద్‌లు పాల్గొంటారన్నారు. కళా సాహిత్య అభిమానులందరూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సురక్షిత భవనాల్లోనే పిల్లలకు తరగతులు

ఒంగోలువిద్య, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : పాఠశాలల్లో సురక్షితంగా ఉన్న భవనాల్లోనే విద్యార్థులకు తరగతులు నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. సురక్షితంగా లేని భవనాల్లో తరగతులు నిర్వహించరాదని ఆదేశించింది. ప్రస్తుతం భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్నందున పైకప్పు పెచ్చులు ఊడిపడటం, నీళ్లు కురుస్తూ ప్రమాదకరంగా ఉన్న గదుల్లో విద్యార్థులకు తరగతులు నిర్వహించవద్దన్నారు. బడిభవనాలు భద్రంగా ఉన్నట్లు ఇంజనీరింగ్ అధికారుల నుంచి ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలని చెప్పారు. సురక్షితంగా లేని భవనాలకు మరమ్మతులు నిర్వహించాలని, మరీ ప్రమాదకరంగా ఉన్న భవనాలనుకూల్చివేయాలని ఆదేశించారు. ప్రమాదకరంగా ఉన్న భవనాలను కూల్చివేసి ఆ స్థలాన్ని క్రీడలు, వృత్తి నైపుణ్యం, మధ్యాహ్నభోజన పథకానికి ఇతర అవసరాలకు వినియోగించుకోవచ్చని సూచించారు. శిథిలావస్థకు చేరిన గోడలకు సమీపంలోకి విద్యార్థులు వెళ్లకుండా చూడాలని, పాఠశాల భవనంలో కూల్చివేతలపై క్షేత్రస్థాయి సిబ్బంది పురోగతిని క్రమంతప్పకుండా పర్యవేక్షించాలన్నారు.

గ్యాస్ సిలిండర్ పేలి ఇరువురికి గాయాలు

ఒంగోలు క్రైం, ఆగస్టు14(ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి ఇరువురికి గాయాలైన ఘటన ఒంగోలు నగరం సత్యనారాయణపురంలోని విజేత ఆసుపత్రి సమీపంలో జరిగింది. గురువారం ఉదయం మేకపాటి శిరీష ఇంట్లో టీ పెడుతుండగా గ్యాస్ లీకైంది. ఆమె బయట నుంచి ఇంట్లోకి వచ్చి లైట్ వేసేందుకు స్విచ్ వేయడంతో మంటలు చెలరేగి శిరీషకు అంటుకున్నాయి. దీంతో పెద్దగా కేకలు పెడుతూ ఇంట్లో ఉన్న శిరీష మామ మేకపాటి మాల్యాద్రి దగ్గరకు వెళ్లింది. మంటలను ఆర్పే ప్రయత్నంలో ఆయన గాయపడ్డాడు. తీవ్రంగా గాయపడిన శిరీషను చికిత్స నిమిత్తం గుంటూరుకు తరలించారు. మాల్యాద్రి ఒంగోలులోని ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు.

లారీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

● 9మందికి గాయాలు

ఒంగోలు క్రైం, ఆగస్టు14(ఆంధ్రజ్యోతి): ముందు వెళుతున్న లారీ సడన్ బ్రేక్ వేయడంతో వెనుక ఉన్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న 9 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. ఈ సంఘటన ఒంగోలు శివారుప్రాంతంలోని త్రోవగుంట సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగింది. విజయవాడ నుంచి కనిగిరి వెళుతున్న ఆర్టీసీ బస్సుకు ఈ ప్రమాదం జరగడంతో అందులో ప్రయాణిస్తున్న తొమ్మిది మందికి స్వల్పగాయాలయ్యాయి. ఈ మేరకు ఒంగోలు తాలుకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నారు.

రైతన్నలకు న్యాయం చేసే ప్రభుత్వం టీడీపీనే

త్వరలోనే వెలిగొండ పూర్తి, మార్కాపురం జిల్లా ఏర్పాటు

ఎమ్మెల్యే నారాయణరెడ్డి



ట్రాక్టర్ నడుపుతున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

మార్కాపురం, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : రైతులకు న్యాయం చేసేది ప్రజా ప్రభుత్వం మాత్రమేనని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన నేపథ్యంలో కృతజ్ఞతగా నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన రైతన్నలు గురువారం పట్టణంలో ట్రాక్టర్‌లతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక అల్లూరి పోలేరమ్మ దేవస్థానం నుంచి సాయంత్రం 4.00 గంటలకు ట్రాక్టర్‌ల ర్యాలీని ఎమ్మెల్యే కందుల ప్రారంభించారు. అక్కడ నుంచి కరెంట్ ఆఫీసు, ఆర్టీసీ బస్టాండ్, గడియార స్తంభం, సప్తగిరి సెంటర్‌ల మీదుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వరకు ట్రాక్టర్‌ల ర్యాలీ జరిగింది. సుమారు 500కు పైగా ట్రాక్టర్‌లు ర్యాలీలో పాల్గొన్నాయి. ఏఎంసీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని పథకాలను అమలు చేస్తున్నారన్నారు. సూపర్‌సిక్స్ పథకాల్లో ఒకటైన అన్నదాన సుఖీభవ ద్వారా రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేశారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా ప్రజల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తున్నా ప్రతిపక్ష నాయకులు కడుపు మంటతో విమర్శలు చేయడం హేయమన్నారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే జగన్‌రెడ్డి జాతికి అంకితం చేసి ప్రజలను మోసం చేశారన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే వెలిగొండ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించడంతో పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. త్వరలోనే ప్రాజెక్టును పూర్తిచేసి ఈ ప్రాంత ప్రజల నీటి కష్టాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తీర్చుతారని చెప్పారు. మార్కాపురం జిల్లా విషయాన్ని గత వైసీపీ నేతలు విస్మరించారన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటించి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, మార్కాపురం, పొదిలి ఏఎంసీ చైర్మన్‌లు మాలపాటి వెంకటరెడ్డి, డాక్టర్ ఇమామ్ సాహెబ్, మార్కాపురం, మిట్టమీదిపల్లి సొసైటీ ప్రెసిడెంట్లు జవ్వాజి రామాంజులరెడ్డి, గొలమారు నాసర్‌రెడ్డి, మార్కాపురం పట్టణ, మండల, తర్లుపాడు మండలాల పార్టీ అధ్యక్షులు పఠాన్ ఇబ్రహీంఖాన్, కాకర్ల శ్రీనివాసులు, ఉడుముల చిన్నపరెడ్డి పాల్గొన్నారు.

రైతు సంక్షేమం టీడీపీతోనే

వైపాలెం ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు

ఎర్రగొండపాలెం : రైతుల సంక్షేమం కోరేది టీడీపీ ప్రభుత్వమని, వారికిచ్చిన మాటను అన్నదాత సుఖీభవ అమలుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నిలుపుకున్నారని టీడీపీ వైపాలెం ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. నియోజకవర్గంలోని రైతులు ట్రాక్టర్లతో ఎర్రగొండపాలెంలో బుధవారం అన్నదాత సుఖీ భవ కృతజ్ఞతా ర్యాలీని నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ ఏఎంసీ కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ రైతులకు తొలివిడత పెట్టుబడి సాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అందించారన్నారు. 2014 నుంచి 2019 వరకు రైతులకు సబ్సిడీపై 24 వేల ట్రాక్టర్లను సంపిణీ చేసిన ఘనత టీడీపీదేనన్నారు. 90 శాతం సబ్సిడీపై 7 డ్రోన్ స్ప్రేయర్లను ఇటీవల పంపిణీ చేసినట్లు తెలిపారు. పులివెందులలో జరిగిన ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేసిన విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పచ్చ టీడీపీ ప్రభంజనం సృష్టించాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ప్రసాదరావు, యేర్వ మల్లికార్జునరెడ్డి, మేకల వళరాజు, ఎం.శ్రీనివాసరెడ్డి, టీడీపీ ద్వితీయ శ్రేణి నాయకులు శనగా నారాయణరెడ్డి, చిట్యాల వెంగళరెడ్డి, వేగినాటి శ్రీను, కాకర్లకోటయ్య, కంచర్ల సత్యనారాయణగౌడ్, షేక్ మాబు, జడి లక్ష్మయ్య, సొసైటి అధ్యక్షులు, రైతునాయకులు, రైతులు పాల్గొన్నారు.



ట్రాక్టర్ల ర్యాలీలో పాల్గొన్న ఎరిక్షన్‌బాబు

నేటి నుంచి ఒంగోలులో పుస్తక మహోత్సవం



మాట్లాడుతున్న విజయ్‌కుమార్

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలులోని పీవీఆర్ బాలుర పాఠశాల ఆవరణలో శుక్రవారం నుంచి ఈనెల 24వ తేదీ వరకు ఒంగోలు పుస్తక మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజయవాడ బుక్‌ఫెస్ట్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతికశాఖ, ఆంధ్రప్రదేశ్ గంటలయ పరిషత్ ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన జరుగుతుందన్నారు. స్థానిక పీవీఆర్ బాలురపాఠశాల ఆవరణలో గురువారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెస్కో ప్రచురణల ప్రతినిధి విజయకుమార్ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో అందరూ పుస్తక పఠనానికి దూరమవుతున్నారన్నారు. సెల్‌ఫోన్లకు, టీవలకు బానిసలుగా మారుతూ సృజనాత్మకతకను కోల్పోతున్నారని తెలిపారు. ఈపరిణామాలు భవిష్యత్‌లో మరింత ప్రమాదకరంగా మారే పరిస్థితి వచ్చిందన్నారు. దీనిని నిలువరించేందుకు ప్రతి ఒక్క తల్లిదండ్రి విద్యార్థులను పుస్తకాలకు మరింత చేరువ చేసేందుకు కృషిచేయాలని కోరారు. అందులో భాగంగానే అమ్మకాలతో సంబంధం లేకుండా పిల్లలకు పుస్తకాలను మరింత చేరువ చేసేందుకు ఈ పుస్తకమహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయనతెలిపారు. విశాలాంధ్ర బుక్ హౌస్‌మేనేజర్ మనోహర్ నాయుడు మాట్లాడుతూ ఈపుస్తకమహోత్సవాన్ని రాష్ట్రమంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, కలెక్టర్ తమీమ్ అన్సారియా, నగర కమిషనర్ వెంకటేశ్వరరావులు ప్రారంభిస్తారన్నారు. పుస్తక మమహోత్సవం ప్రతిరోజూ మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగుతుందని చెప్పారు. ప్రజాశక్తి బుక్‌హౌస్ జనరల్ మేనేజర్ లక్ష్మయ్య మాట్లాడుతూ పుస్తక మహోత్సవం సందర్భంగా ప్రతిరోజూ సాహితీ సభలు, పుస్తక పరిచయాలు, సైన్స్ ఆవిష్కరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జేవీవీ నాయకులు సీపీ ప్రసాద్, సాహితీవేత్త పొన్నూరు శ్రీనివాసులు, జయప్రకాష్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

ఆపదలో ఉన్న వారికి సాయం చేయడమే సీఎం లక్ష్యం

● మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి

● 121 మందికి 60.77 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న మంత్రి స్వామి

టంగుటూరు (కొండపి), ఆగస్టు14 (ఆంధ్రజ్యోతి): ఆనారోగ్యంతో ఆపదలో ఉన్నవారికి సాయం చేయడమే సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖామంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. గురువారం ఉదయం తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి స్వామి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 121 మంది అనారోగ్య బాధితులకు రూ.60.77 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులతోపాటు సీఎం చంద్రబాబు బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ పంపిన లేఖను కూడా అందజేశారు. మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఇప్పటి వరకు నియోజవకర్గంలో 631 మందికి రూ.5.73 కోట్లు ఆర్థిక సాయం అందించామన్నారు.

● డ్రోన్ పంపిణీ....

జరుగుమల్లి మండలంలోని చతుకుపాడు గ్రామానికి చెందిన తారకరామ సి.హెచ్.సి గ్రూపునకు సబ్సిడీపై మంజూరయిన కిసాన్ డ్రోన్‌ను మంత్రి స్వామి పంపిణీ చేశారు. యూనిట్ విలువ రూ.9.80 లక్షలు కాగా ఇందులో రూ.7.84 లక్షలు సబ్సిడీ పోను గ్రూప్‌వాటాగా రైతులు రూ.1.96 లక్షలు చెల్లించారని మంత్రికి అధికారులు వివరించారు.

మట్టి గణపతిని పూజిద్దాం

టంగుటూరు (కొండపి), ఆగస్టు14 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ హిత మట్టిగణపతిని పూజిద్దామని మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. గురువారం తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి వాలంటీర్ ఎన్విరాన్‌మెంట్ ఆర్గనైజేషన్ ప్రచురించిన 'మట్టి గణపతే - మహా గణపతి' వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు.

గురుకుల విద్యార్థినికి ప్రోత్సాహంగా రూ.లక్ష అందజేసిన మంత్రి

కొండపి(సింగరాయకొండ), ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం కష్టపడి చదువుకునే పేద విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు. సింగరాయకొండ పాఠశాల ఇంటర్ విద్యార్థి సూరపోగు డెలీషియా యూఎస్‌ఏలో కెన్నడీ లుగర్ యూత్ ఎక్స్ఛేంజ్ అండ్ స్టడీ పథకం కింద ఉన్నత విద్య అభ్యసించడానికి అరుదైన అవకాశం పొందగా ఆమెకు మంత్రి స్వామి ప్రోత్సాహంగా లక్ష రూపాయల చెక్‌ను గురువారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గురుకుల సంస్థ అదనపు కార్యదర్శి సునీల్‌రాజ్‌కుమార్, అకడమిక్ సంయుక్త కార్యదర్శి సంజీవరావు, డీసీవో, కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థికసాయం



ఆర్థిక సాయం అందిస్తున్న క్షీరపురి క్లబ్ సభ్యులు

చీరాల, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : చీరాల గౌతమీ కాలేజ్‌లో విద్యాభ్యాసం పూర్తి చేసి ఉన్నత చదువులు అభ్యసించేందుకు వెళుతున్న నిరుపేద విద్యార్థి పల్లా యోగానంద్‌కు రోటరీ క్లబ్ ఆఫ్ క్షీరపురి వారి ఆధ్వర్యంలో రూ.40 వేలు ఆర్థిక సాయం అందజేశారు. దాతలు బండారుపల్లి హేమంత్ కుమార్, అడ్డగడ మల్లికార్జున, మద్దుల నాగేశ్వరరావు, ఆలపాటి వినయ చౌదరి మాట్లాడుతూ విద్యతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని, అయితే ఆర్థికసరమైన సమస్యలతో ఎవ్వరి చదువుకు ఆటంక కాకూడదని చెప్పారు. కార్యక్రమంలో నాగమల్లేశ్వరరావు, వంశీకృష్ణ, విజయ్‌కుమార్, రమణ, దేవరాజ్, వెంకటేశ్వరరావు, గౌతమి విద్యా సంస్థల అధినేత వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన తల్లి, కుటుంబ సభ్యుల చెంతకు..

● బీహార్ నుంచి చీరాలకు వస్తున్న కుమారుడు

కొత్తపేట(చీరాల), ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : తప్పిపోయి వచ్చి ఆంధ్రాలో యాచిస్తున్న తల్లిని నేడు కుమారుడు కలవనున్నాడు. బీహార్‌కు చెందిన సుమారు 50 ఏళ్ల మహిళ తప్పిపోయి కొన్నేళ్ల క్రితం ఆంధ్రాకు చేరింది. అక్కడక్కడ నుంచి యాచనపై ఆధారపడుతోంది. కొద్ది రోజుల క్రితం చీరాల పరిధిలోని కొత్తపేట జంక్షన్‌లో యాచిస్తూ చీరాల శక్తి టీం ఎస్సై హరిబాబు కంట పడింది. దీంతో తెలుగు తెలియని ఆమెతో స్థానిక బీహారిల సహకారంతో ఎట్టకేలకు బీహార్‌లోని ఆమె కుమారుడికి ఫోన్ ద్వారా సమాచారం చేరవేశారు. దీంతో ఆయన శుక్రవారం ఉదయం చీరాలకు చేరుకుని తల్లిని కలవబోతున్నాడు. దీంతో ప్రజలు చీరాల శక్తి టీం పోలీసులను అభినందిస్తున్నారు.

టిడిపీ నాయకుల సంబరాలు

ఇంకొల్లు,ఆగస్టు 14,(ఆంధ్రజ్యోతి) : పులివెందుల, ఒంటి మిట్ట జడ్పీటిసి స్థానాల ఉపఎన్నికలలో టీడీపీ అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో విజయం సాధించడంతో ఇంకొల్లులో ఇంకొల్లులో ఆ పార్టీ శ్రేణుల సంబరాలు చేసు కున్నాయి. ఈ సందర్భంగా మిఠాయిలు పంచారు. కార్య క్రమంలో పర్చూరు మార్కెట్ యార్డు చైర్మన్ గుంజి వెంకట్రావు, ఇంకొల్లు పీఏసీఎస్ చైర్మన్ కరి శ్రీనివాసరావు, ఇంకొల్లు టౌన్ పార్టీ అధ్యక్షులు వలేరు మార్క్, బోడావు శివయ్య, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డెంగ్యూ నివారణకు చర్యలు

ఇంకొల్లు, ఆగస్టు 14,(ఆంధ్రజ్యోతి) : దోమలువృద్ధి చెందకుండా డెంగ్యూ వ్యాప్తి నివారణకు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఇంకొల్లు పిహెచ్‌సి డాక్టర్ అంజలి అన్నారు. మండలంలోని ఇంకొల్లు, ఇడుపులపాడు, పూసపాడు సచివాలయాల పరిధిలోని నీటి నిల్వలలో గాంబూసియా చిన్న చేపలను విడిచి పెట్టారు. ఇది దోమల లార్వాలను తింటాయన్నారు.

స్త్రీ శక్తికి.. సిద్ధం

(5వ పేజీ తరువాయి)

అవగాహన కల్పించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఫ్లెక్సీల రూపంలో డిస్‌ప్లే చేశారు. మహిళల ఉచిత ప్రయాణానికి పల్నాడు జిల్లాలో 399 బస్సులను ఆర్టీసీ సిద్ధం చేసింది. చీరాల బస్టాండ్ వేదికగా శుక్రవారం సాయంత్రం స్త్రీశక్తి పథకాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించనున్నారు. జిల్లా వ్యాప్తంగా 87 రూట్లలో ఆర్టీసీ సర్వీసులు నడుస్తుండగా, 90 శాతం రూట్లలో స్త్రీశక్తి పథకం అమలుకానుంది.

రద్దీ దృష్ట్యా భద్రతపై ప్రత్యేక శ్రద్ధ..

శుక్రవారం నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలవుతున్న దృష్ట్యా భద్రతపై ఆర్టీసీ ప్రత్యేక శ్రద్ధ పెట్టనున్నది. గతంతో పోలిస్తే బస్సుల్లో ప్రయాణించే మహిళల సంఖ్యలో దాదాపు 25 శాతం పెరుగుదల నమోదు కానుందనే అంచనాలు ఉన్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని అటు బస్సుల్లో, ఇటు డిపోలు, బస్టాండ్ ప్రాంగణాల్లో కూడా పెరిగే రద్దీని సమర్థంగా నిర్వహించడానికి సిబ్బందికి ఇప్పటికే కొన్ని సూచనలు చేసినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. మహిళల భద్రతతో పాటు వారితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి చెబుతున్నారు. ఆరంభంలో అవగాహన లేక అనుమతి లేని బస్సుల్లో కూడా మహిళలు ఎక్కే అవకాశం ఉందని, సంయమనంతో ఉండి వారికి సమాధానం చెప్పాలని ప్రభుత్వం సిబ్బందికి సూచిస్తోంది.

ఉచిత ప్రయాణం వర్తించే బస్సులు..

స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆర్టీసీలో ఐదు రకాల బస్సులకు మహిళలకు ఉచిత ప్రయాణం వర్తించేలా ప్రభుత్వం ఇప్పటికే జీవో జారీ చేసింది. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు బస్సుల్లో మహిళల రద్దీ 20 నుంచి 30 శాతం మేరా పెరిగే అవకాశం ఉందని ఆ మేరకు ఏర్పాట్లు చేశారు. పల్లె వెలుగు బస్సుల్లో ఫుట్‌బోర్డు విస్తరణ, లోపల నిల్చొన్న మహిళలు పట్టుకునేలా హ్యాండిల్ స్లింగ్స్, అత్యవసర ద్వారం వంటి ఏర్పాట్లు చేశారు.

స్వాతంత్ర్య వేడుకలకు సర్వం సిద్ధం

అవీఇవీ

ముస్తాబైన పోలీసు పరేడ్ గ్రౌండ్

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న మంత్రి స్వామి

400 మందికి ప్రశంసాపత్రాలు



ఒంగోలులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో చురుగ్గా సాగుతున్న ఏర్పాట్లు

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు జరిగాయి. జిల్లా స్థాయి వేడుకలకు ఒంగోలులోని పోలీసు పరేడ్ గ్రౌండ్ ముస్తాబైంది. రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి శుక్రవారం ఉదయం 9.00 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా అక్కడ పలు కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 400 మందికిపైగా అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితోపాటు వివిధ రంగాల్లోని ప్రముఖులకు ప్రశంసాపత్రాలను అందజేయనున్నారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ స్టాల్స్, శకటాల ప్రదర్శన ఉంటుంది. మరోవైపు విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించనున్నారు. వేడుకలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ రంగాల ప్రముఖుల కోసం ప్రత్యేకంగా సీటింగ్‌ను ఏర్పాటు చేశారు. తిలకించేందుకు తరలి వచ్చే ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నారు. స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని జిల్లా పరిపాలన భవన్ (కలెక్టరేట్)ను విద్యుత్‌దీపాలతో అలంకరించారు. వర్షం కురిస్తే ప్రత్యామ్నాయంగా పోలీసు పరేడ్ గ్రౌండ్ పక్కనే ఉన్న కల్యాణ మండపంలో వేడుకలు నిర్వహించనున్నారు.

భారీ వర్షం.. నష్టం.. కష్టం

(7వ పేజీ తరువాయి)

నీరు ప్రవహించడంతో రాకపోలకు అంతరాయం ఏర్పడింది. క్రోసూరు మండలంలోని దొడ్లేరులో గృహాల్లోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. అమరావతి మండలంలో నరుకుళ్లపాడు, ఎండ్రాయి వాగుల వెంబడి వరదనీరు భారీగా ప్రవహిస్తుంది. వరద ప్రభావంతో నరుకుళ్లపాడు వద్ద అమరావతి గుంటూరు రహదారి పక్కన మట్టి కొతపడింది. వరదనీటిలో ఉన్న మొక్కలు నల్లబడుతూ మొక్కలు ఎండిపోయే పరిస్థితి నెలకుంది. తుంగభద్ర, కొల్లిమర్ల డ్రెయిన్‌తో పాటు చేబ్రోలు మండలంలోని గుంటూరు నల్లడెయిన్ ఉధృతి రెండో రోజు కూడా కొనసాగింది. డ్రెయిన్‌పై నుంచి వచ్చే వరద నీటితో పొన్నూరు, చేబ్రోలు మండలాల్లోని వరి పొలాల్లోని వాన నీరు బయటకు వెళ్లే అవకాశం లేకుండా పోయింది. తాడికొండ మండలంలో భారీ వర్షానికి 11,461 ఎకరాల్లో పంటలు నీటమునిగినట్లు వ్యవసాయశాఖ అధికారులు నివేదికలు సిద్ధం చేశారు. గురువారం కూడా కొండవీటి వారు, ఎర్రవాగు ఉధృతంగా ప్రవహించాయి.

కృష్ణానదికి పోటెత్తిన వరద

కృష్ణానదిలో వరద ఉధృతంగా ప్రవహిస్తుంది. అమరావతి వద్ద కృష్ణానదిలో సుమారు 5 అడుగుల ఎత్తులో నీటి ప్రవాహం కొనసాగుతోంది. నదిలో నీటి మట్టం పెరగడంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయి. గంట గంటకు వరద ఉధృతి పెరుగుతూ లోతట్టు ప్రాంతాలను వరద నీరు ముంచెత్తుతోంది. కొల్లూరు మండలంలోని చింతల్లంక, పోతార్లంక గ్రామాల వద్ద లోతట్టు ప్రాంతాల్లోని వాణిజ్య పంటలు ముంపునకు గురయ్యాయి. అరవింద వారధి ఎగువన ఉన్న గండిలో నుంచి నీరు పెసర్లంక గ్రామాన్ని చుట్టుముట్టి కొల్లూరు కరకట్టను తాకింది. వరద ఉధృతి మరింత పెరిగితే లంక గ్రామాల్లోని ప్రజలను ఏ క్షణమైన ఖాళీ చేసేందుకు అధికార యంత్రాంగం సమాయత్తమైంది. ప్రభుత్వ పాఠశాలల్లో పునరావాస కేంద్రాలను సైతం ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి, కొల్లూరు తహసీల్దార్ కార్యాలయంలో మకాం వేసి అధికారులను సమీక్షిస్తూ ముందస్తు చర్యలకు సిద్ధమవుతున్నారు.

వెద వెతలు

గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో తొలుత వర్షాభావ పరిస్థితుల్లో ఖరీఫ్‌లో వరి సాగు విషయంలో అధికశాతం రైతులు వెద పద్ధతి వైపే మొగ్గు చూపారు. ఎకరానికి రూ.పది వేల వరకు ఖర్చు చేశారు. గత నెలలో, ప్రస్తుతం కురిసిన భారీ వర్షాల ధాటికి వరి నష్టపోయినట్లు రైతులు వాపోతున్నారు. పెట్టిన పెట్టుబడి మొత్తం వర్షార్పణమైనట్లేనని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. వరిపైరు లేత దశలో ఉందని ఇప్పటికే 48 గంటల నుంచి నీళ్లలోనే ఉందని, అది కుళ్లిపోవడం ఖాయమని, పెట్టిన పెట్టుబడి అంతా నష్టపోవడమేననే రైతులు వాపోతున్నారు. వరుణుడు గురువారం శాంతించినా రెండు రోజుల నుంచి పైర్లు ముంపులోనే ఉండడంపై రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూర్తిస్థాయిలో నష్టం తేలడానికి మరో రెండు రోజుల సమయం పడుతుందని వ్యవసాయశాఖ చెబుతోంది. పొలాల్లో నిలిచిన నీళ్లను బయటకు పంపడానికి ఉన్న అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నామని, రైతులకు కూడా ఈ విషయంలో ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు.

బాపట్ల జిల్లాలో 16,309 హెక్టార్లు ముంపు

గురువారం బాపట్ల జిల్లా వ్యాప్తంగా 13 మీమీ. సగటు వర్షపాతం కురవగా అత్యధికంగా కారంచేడు మండలంలో 23 మీమీ. వర్షం కురిసింది. వర్షాల ధాటికి జిల్లా వ్యాప్తంగా ముంపు బారిన పడిన పైర్ల విస్తీర్ణంపై వ్యవసాయశాఖ ప్రాథమిక అంచనాలు రూపొందించింది. 9 మండలాల పరిధిలోని 69 గ్రామాలపై కుండపోత వర్షాల ప్రభావం ఉన్నట్లు తేల్చారు. వరి 16,197, వేరుశనగ 112 హెక్టార్లలో ముంపునకు గురికాగా 21,108 మంది రైతులపై ప్రభావం చూపినట్లు అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. ఇవి ప్రాథమిక అంచనాలేనని, పొలాల్లో వరద తగ్గుముఖం పట్టాక కచ్చితత్వంతో కూడిన గణన ఉంటుందని అధికారులు తెలిపారు.

రోటరీ క్లబ్ అవయవదాన కమిటీ ఆధ్వర్యంలో నేత్రదానం

ఇంకొల్లు, ఆగస్టు 14,(ఆంధ్రజ్యోతి) : ఇంకొల్లు రోటరీ అవయవదాన కమిటీ ఆధ్వర్యంలో గురువారం నేత్రదానం జరిగింది.బోదవాడ గ్రామానికి చెందిన కొమ్మారెడ్డి వీరారెడ్డి(98) మృతి చెందగా కుటుంబసభ్యులు అంజిరెడ్డి,రమాదేవి,గాదె అంజమ్మ సహకారంతో శంకర కంటి వైద్యులు మృతుని నేత్రాలను సేకరించారు.నేత్రదానంకు సహకరించిన కుటుంబసభ్యులను రోటరీ అవయవదాన కమిటీ సభ్యులు సోమేపల్లి రామ్మోహనరావు,జెట్టి స్వామి,రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బలగం కోటేశ్వరరావు,అలవల రామిరెడ్డి,సభ్యులు అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

● పర్చూరు - చీరాల రోడ్డులో ఘటన

పర్చూరు, అగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన పర్చూరు - చీరాల రోడ్డులోని స్థానిక జీవీఎం పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో గురువారం చోటుచేసుకుంది. ఈప్రమాదంలో పర్చూరుకు చెందిన షేక్.ఇమాంస(42) మృతి చెందారు. గ్రామానికి చెందిన ఇంమాంస వృత్తి రీత్యా టైలర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆయన తన ద్విచక్ర వాహనంపై చీరాల వెళ్లి తిరిగి వస్తుండగా బైక్ జారిపడటంతో తలకు బలమైన గాయాలయ్యాయి. క్షతగ్రాత్రుడిని 108 వాహనం ద్వారా చీరాల తరలిస్తుంగా మృతి చెందాడు. మృతునికి భార్య కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుటుంబానికి ఆదారం అయిన భర్త చనిపోవటంతో కుటుంబ సభ్యుల రోదలనలు మిన్నంటుకున్నాయి. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

అవీ..ఇవీ..

తాటివారిపాలేనికి మూడుబోర్లు మంజూరు


తాటివారిపాలెం గ్రామంలో వేస్తున్న బోరు

మార్టూరు, ఆగస్టు14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాటివారిపాలెం గ్రామంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మూ డు బోర్లు మంజూరు చేయించారు. దాంతో మాజీ సర్పంచ్ వజ్జా వీరాంజనేయులు ఆధ్వ ర్యంలో గురువారం మూడు బోర్లు ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో గతంలో వేసిన కొన్ని బోర్లు వట్టిపోగా, మరి కొన్ని చోట్ల ప్రజల అవసరం కోసం చేతిపంపులు ఏర్పాటు చేయాలని టీడీపీ నాయకులు భావించారు. వారు ఈ విషయాన్ని ఎమ్మెల్యే ఏలూరి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన మూడు బోర్లను మంజూరు చేయించారు.

దివ్యాంగులకు ప్రత్యేక వసతులు కల్పించండి

● ఎంపీడీవోకు వినతిపత్రం

వేటపాలెం(చీరాల), ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి ప్రతినిధులు వేటపాలెం ఎంపీడీవో రాజేష్‌బాబును కోరారు. గురువారం ఎంపీడీవోను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం -2016 ప్రకారం నిధులు కేటాయించినట్లు వివరించారు. ఈ ప్రకారం నిరాశ్రయులైన దివ్యాంగులపై దృష్టి సారించాలని కోరారు. అందుకు ఎంపీడీవో సానుకూలంగా స్పందించారు. కాలేషా, రమేష్, రవితేజ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మూడు ద్విచక్రవాహనాలు స్వాధీనం

అద్దంకి, ఆగస్టు14(ఆంధ్రజ్యోతి): పలు సందర్భాలలో మూడు ద్విచక్ర వాహనాలను చోరీ చేసిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. సీఐ సుబ్బరాజు కథనం మేరకు కొరిశపాడు మండలం మేదరమెట్ల కు చెందిన కుంచాల ఏసుకుమార్, పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన ఉప్పాల శివయ్యలు అద్దంకి పట్టణంలో 2023 డిసెంబర్ 9న అద్దంకికి చెందిన అంజలి, 2024 జూన్24న రమేష్‌ల స్కూటిలను, అద్దంకి మండలం ధేనువకొండ కు చెందిన 2025 జూన్9న గుంజి అంకమ్మల మోటార్ సైకిల్‌ను దొంగలించారు. గురువారం ఎస్సై నరసింహులు, సిబ్బంది వాహనాల తనిఖీ చేస్తుండగా ఇరువురు పట్టుబడ్డారు. ఇరువురిని అరెస్ట్ చేసి రెండు స్కూటీలు, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు సీఐ సుబ్బరాజు వివరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

● ఆర్‌టీసీ బస్సు- మోటారు సైకిల్ ఢీకొనడంతో ఘటన

మేదరమెట్ల, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : విజయవాడ నుంచి ఒంగోలు వెళుతున్న ఆర్టీసీ బస్సు - తమ్మవరం నుంచి వెంపరాల వెళుతున్న మోటారు సైకిల్ ఢీకొన్న ఘటనలో యువకుడు మృతిచెందారు. బుధవారం రాత్రి విజయవాడ నుంచి ఒంగోలు వస్తున్న ఆర్టీసీ బస్సు అద్దంకి మండలం వెంపరాలకు చెందిన షేక్ జిలానీ బాషా(27)ను మేదరమెట్లలోని ఓ ప్రైవేటు పాఠశాల ఎదురుగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జిలానీబాషాను స్థానిక పోలీసులు మేదరమెట్ల పీహెచ్‌సీకి తరలించారు. అప్పటికే ఆయన మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బాషా తమ్మవరంలో వేడుకకు హాజరై వెంపరాల తిరిగి వస్తుండగా ఘటన జరిగింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నారు.

ఆగి ఉన్న కారును ఢీకొన్న మరో కారు

మేదరమెట్ల : జాతీయ రహదారిలో గుడిపాడు- వెంకటాపురం మధ్య ఆగి ఉన్న కారును మరో కారు ఢీకొన్న ఘటనలో ముగ్గురు గాయపడ్డారు. గురువారం పర్చూరు నుంచి ఒంగోలు వెళుతున్న కారు డ్రైవర్ నిద్రమత్తులోనికి జారడంతో స్థానిక రాజస్తాన్ దాబా ఎదురుగా రోడ్డు అంచులో ఆగి ఉన్న కారును ఢీకొంది. కారులోని ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మేదరమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

ఈ రోడ్డులో ప్రయాణం అంటే హడలే

● బల్లికురవ- మార్టూరు దారిలో మోకాటి లోతు గోతులు
● వర్షపునీరు నిలిచి ప్రమాదాలు

బల్లికురవ, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని బల్లికురవ మార్టూరు ఆర్‌అండ్‌బీ రోడ్డులో ప్రయాణం అంటే ప్రయాణికులు హడలి పోతున్నారు. ఈ రోడ్డున కొత్త వ్యక్తులు ఎవరైన వస్తే గోతులలో ఉన్న వర్షపు నీటిలో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. అడుగడుగుకు మోకాటి లోతు గోతులు ఉండడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరైతే గోతుల వద్ద ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. అధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


తటాకాన్ని తలపిస్తున్న బల్లికురవ-మార్టూరు రోడ్డు

బల్లికురవ నుంచి వయా నాగరాజుపల్లి మీదుగా వెళ్లే మార్టూరు రోడ్డు 10 కిలోమీటర్ల ఉంది. ఈ రోడ్డును గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగానే ఆరు కిలోమీటర్ల మేర డబుల్ రోడ్డుగా అభివృద్ధి పరిచారు. అనంతరం ఏడేళ్ల నుంచి మిగిలిన ఆ నాలుగు కిలో మీటర్ల మేర ఉన్న రోడ్డు గురించి ఎవరూ పట్టించుకో వడం లేదు. దీంతో రోడ్డు మొత్తం గోతలమయమైంది. నిత్యం వందల గ్రానైట్ లారీలు ముడిరాయిని తీసుకుని గ్రానైట్ ఫ్యాక్టరీలకు ఈ రోడ్డున రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ గోతుల్లో పడి నిత్యం ఏదో ఒక లారీ బోల్తా పడుతోంది. ఇక ఆటోలలో ప్రయాణించే వారు, నిత్యం పాఠశాలకు బస్సుల్లో వెళ్లే వారు మరింత ఆందోళన చెందుతున్నారు. ఏదైన ప్రమాదం సంభవిస్తే విద్యార్థుల ప్రాణాల కు ముప్పు పొంచి ఉందని పేర్కొంటున్నారు. వర్షాకాలంలో సమస్య మరింత తీవ్రంగా ఉంటోందని ఇప్పటికైనా అధికా రులు స్పందించి రోడ్డు అభి వృద్ధికి నిధులు మంజూరయ్యే వరకు పెద్ద గోతుల మరమ్మతు లు అయిన చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


నక్కబొక్కలపాడు- నాగరాజుపల్లి గ్రామాల మధ్య రహదారి

సూపర్ సిక్స్ పథకాల అమలుతో ప్రజల మన్ననలు

రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

పంగులూరు, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రజాకూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో సూపర్ సిక్స్ పథకాలను అమలుచేయడం ద్వారా ప్రజల మన్ననలు పొందుతోందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సామాజిక పింఛన్లు పెంచడంతో పాటు మూడునెలల మొత్తాన్ని ఏక కాలంలో లబ్ధిదారులకు ఒకేసారి చల్లిస్తున్నట్లు తెలిపారు. ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికివందనం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులందరికీ అన్నదాత సుఖీభవ అమలు, ఉచితగ్యాస్ సిలిండర్లు పంపిణీచేస్తున్నట్లు వివరించారు. మహిళలకు ఉచితబస్సు పథకం అమలుకు నేడు శ్రీకారం చుట్టడంద్వారా ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకొంటోంద న్నారు. రాష్ట్రంలో 1500 కొత్తబస్సులు ప్రవేశపెట్టడం ద్వారా ఆర్‌టీసీకి పూర్వవైభవం తీసుకొచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో అనారోగ్య బాధిత కుటుంబాలకు ఇప్పటివరకు రూ.400 కోట్ల సీఎం సహాయనిధిని అందజేసినట్లు వివరించారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 1021 మందికి సీఎంఆర్‌ఎఫ్ అందజేశామన్నారు. అదేవిధంగా ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

స్ఫూర్తిదాయకంగా హర్‌ఘర్ తిరంగా ర్యాలీలు

ఉత్సాహంగా పాల్గొన్న ప్రజలు, చిన్నారులు

చీరాల, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా గురువారం చీరాలలో భారీ జాతీయ జెండా ప్రదర్శన నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి డా.మహేంద్రనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 79 అడు గులు జాతీయజెండాతో 'హర్ ఘర్ తిరంగ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో పలు ప్రధా న వీధుల్లో జెండాతో ర్యాలీ నిర్వహించగా పెద్ద ఎత్తున ప్రజలు, పలు పాఠశాలల చిన్నా రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎంతోమంది మహనీయులు త్యాగఫలితం దేశ స్వాతంత్ర్య మని అటువంటి అమర వీరుల త్యాగాలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ సాంబశివరావు, కమిషనర్ అబ్దుల్ రషీద్, డీఈ రఘురామ్, కౌన్సి లర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.


చీరాలలో 79 అడుగుల భారీ జాతీయ జెండా ప్రదర్శన

సంతమాగులూరు : భారత జాతీయ పతకాన్ని ప్రతి భారతీయుడి ఇంటిపై ఎగరవేసి దేశభక్తిని, జాతీయ సమైక్యతను చాటాలని ఏల్చూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి తెలిపారు. గురువారం మండలంలోని ఏల్చూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ జెండాతో హర్ ఘర్ తిరంగ ర్యాలీని గ్రామంలో నిర్వహించారు. ఈ ప్రదర్శనతో యువతకు, విద్యార్థులకు దేశభక్తి భావన పెరుగుతోందన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ ప్రమీల, మహిళా పోలీసులు మహా లక్ష్మి, అమీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక వద్ద శివుని విగ్రహ ప్రతిష్ఠ

సంతమాగులూరు ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : సంతమాగులూరు మండలంలోని సంతమాగులూరు పాత మాగులూరు గ్రామ హిందువుల శ్మశాన వాటిక ముఖద్వారంలో ఆధ్యాత్మికత శోభిల్లే విధంగా రమారమి పది అడుగుల ఎత్తైన ఏకరాతి మహాశివుని విగ్రహానికి జీవప్రతిష్ఠ గురువారం నిర్వహించారు. వేద పండితులు ముందుగా నిర్ణయించిన ముహూర్తం ప్రకారం గురువారం ఉదయం 10.48 నిమిషాలకు శివాలయ ప్రధాన అర్చకులు కూరపాటి సత్యనారాయణ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణ నడుమ శివుని విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక అలంకరణతో జీవ ప్రతిష్ఠ చేశారు. కార్యక్రమంలో సంతమాగులూరు గ్రామ నాయకులు కర్మశాల నిర్మాణ సమన్వయకర్త అట్లా పెద్ద వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేక భారీ వాహనంలో తీసుకొచ్చిన శివుని విగ్రహానికి విశేష పూజలు చేశారు. కార్యక్రమంలో సంతమాగులూరు పాత మాగులూరు గ్రామానికి చెందిన కూటమి నాయకులు, టీడీపీ నాయకులు చేవూరు వాసురెడ్డి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న దాతలు

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠలు

పెద్దఎత్తున హాజరైన భక్తులు

బల్లికురవ, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తూరు గ్రామంలో గురవారం అంగరంగ వైభవంగా పోలేరమ్మతల్లి, అంకమ్మ తల్లి దేవాలయాలు, మరియు వెంకటేశ్వర స్వామి శంకు చక్రాల నామాల ప్రతిష్ఠ కార్యక్రమం జరిగింది. గ్రామస్థులు సమష్టి కృషితో పెద్ద ఎత్తున విరాళాలు సేకరించి గ్రామంలో నూతన దేవాలయాలను నిర్మించారు. గత మూడు రోజుల నుండి గ్రామంలో ప్రతిష్ఠ పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. వేద పండితులు కృష్ణ శర్మ పర్యవేక్షణలో ప్రతిష్ఠా కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకోంది. శ్రావణ మాసం అమ్మవారి విగ్రహాల ప్రతిష్ఠ కావటంతో పలు గ్రామాల నుండి భక్తులు తరలి వచ్చి ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రతిష్ఠ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం నుండి కొత్తూరు గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు.


ప్రతిష్ఠ సందర్భంగా పూజల్లో పాల్గొన్న భక్తులు


అంకమ్మ, పోలేరమ్మ విగ్రహాలు

కూకట్లపల్లిలో నిరుపేద రైతుల ఆందోళన

రికార్డులో పేరు నమోదు చేయకపోవడంపై ఆగ్రహం


రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్ రవినాయక్

బల్లికురవ, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): తమకు భూములు, పట్టాదారు పుస్తకాలు కూడా ఇచ్చి రికార్డులో నమోదు చేయలేదని దీంతో తాము ప్రభుత్వ పథకాలను పొందలేక పోతున్నామని కూకట్లపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీ రైతులు గురువారం ఆందోళన చేపట్టారు. బల్లికురవ తహసీల్దార్ కార్యాలయం వద్ద వారు సీఐటీయూ నేత గంగయ్యతో కలిసి ఆందోళన చేస్తుండగా తహసీల్దార్ రవినాయక్ వారి వద్దకు వచ్చి మీ సమస్య ఉంటే తెలియజేస్తే విచారణ చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. మీ వద్ద ఉన్న పత్రాలను అందజేయాలని కోరారు. దీంతో వారు వెంటనే ఆందోళన విరిమించారు.

నూరు శాతం అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి


ఎంపీడీవోకు ప్రణాళికను వివరిస్తున్న శ్రీనివాసరావు

బల్లికురవ, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): గ్రామాలలో నిరక్షరాస్యులను గుర్తించి వారికి అక్షరాస్యులుగా తీర్చి దిద్దేలా ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నామని ఎంపీడీవో జి, పాంగురంగస్వామి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రం నుండి వచ్చిన వయోజన విద్య పర్యవేక్షకులు శ్రీనివాసరావు ఎంపీడీవోతో సమావేశం అయ్యారు. బల్లికురవ మండలంలో 3700 మంది నిరక్షరాస్యులు ఉన్నారని వారిని బ్యాచ్‌లుగా విభజన చేసి వలంటీర్లను ఏర్పాటు చేసి వారిని అక్షరాస్యులుగా తీర్చి దిద్దేలా చర్యలు చేపట్టాలని కోరారు. అక్షర ఆంధ్ర అనే పేరుతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, పొదుపు సంఘాలలో ఉన్న వారిని ఉపాధి కూలీలను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని కోరారు.

దాతల సహకారంతో సభావేదిక నిర్మాణం

ఇంకొల్లు, ఆగస్టు 14, (ఆంధ్రజ్యోతి) : ఇంకొల్లు పంచాయితీ ఆవరణలో దాతల సహకారంతో 3లక్షలతో సభావేదిక నిర్మాణం చేయనున్నట్లు పంచాయితీ కార్యదర్శి అడ్డగడ్డ వెంకటేశ్వర్లు తెలిపారు.ఇంకొల్లుకు చెందిన వ్యాపారవేత షేక్ మబ్బులుసాహెబ్ ఇటీవల మృతి చెందగా ఆయన జ్ఞాపకార్థం వారి కుమారులు నజీర్ అహ్మద్,బషీర్ అహ్మద్ పంచాయితీ ఆవరణలో సుమారు 3 లక్షలతో సభావేదిక నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. గురువారం నిర్మాణపు పనులు ప్రారంభించగా మాజీ వైస్ సర్పంచ్ మాబాష,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలలో విద్యార్థినుల సత్తా

వేటపాలెం(చీరాల), ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : విజయవాడలో ఈ నెల 18 నుంచి జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు వేటపాలెం బాలికల పాఠశాలకు చెందిన గాయత్రి, బిందు ఎంపికయ్యారు. ఇటీవల ప్రకాశం జిల్లా త్రోవగుంటలో నిర్వహించిన పోటీల్లో సత్తాచాటి వీరు అర్హత సాధించారు. అయితే రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ప్రతిభ కనబరిస్తే డిసెంబర్ 4 నుంచి 13 వరకు చైనాలో జరిగే వరల్డ్ స్కూల్ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ క్రమంలో గురువారం స్కూల్లో నిర్వహించిన సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు సరోజని, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రావణి, దేవభిక్షం ప్రత్యేకంగా అభినందించారు.

వైభవంగా విమాన కలశ పునఃప్రతిష్ఠ


కలశాన్ని తీసుకెళుతున్న దాతలు, ప్రతిష్ఠిస్తున్న అర్చకులు, భక్తులు

అద్దంకి, ఆగస్టు14 (ఆంధ్రజ్యోతి): శింగరకొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం విమాన కలశ పునఃప్రతిష్ఠ గురువారం వైభవంగా నిర్వహించారు. మంగళవారం నుంచి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి గురువారం దాతలు కోనేటి అనిల్, సాహిత్య, శేఖర్, శైలజ దంపతులు సహకారంతో విమాన కలశ ప్రతిష్ఠ నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ధర్మకర్తల మండలి చైర్మన్ గుంజి శ్రీనివాసరావు, ఈవో మద్దినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

నేటి స్వాతంత్ర్య నినాదం క్విట్ ట్రంప్

చీరాల, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : నేడు ప్రతిఒక్కరూ నినందించాల్సిన స్వాతంత్ర్య నినాదం 'క్విట్ ట్రంప్ - క్విట్ పాకిస్థాన్' అని సామాజికవేత్త సర్విశెట్టి సుబ్బరామయ్య పేర్కొన్నారు. పాకిస్తాన్‌కు ట్రంప్ తోడై భారతదేశ మూలాలను ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్నట్లు చెప్పారు. 'మేక్ ఇన్ ఇండియా' నినాదంతో స్వదేశీ వస్త్రాలను ధరించాలని సుబ్బరామయ్య ఒక ప్రకటనలో కోరారు.

రోటరీ భవన నిర్మాణానికి భూమి పూజ


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

మార్టూరు,ఆగస్టు14(ఆంధ్రజ్యోతి): మార్టూరులో రోటరీ భవన నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశి వరావు భూమి పూజ చేశారు. పట్టణంలో పడమర బజారున సాయిబాబా వాటర్‌ప్లాంట్ నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లే రోడ్డులో ప్రభుత్వ స్థలంలో భవనం నిర్మించనున్నారు. ఇంచుమించు 5 సెంట్లు విస్తీర్ణంలో భవన నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భవన నిర్మాణానికి రోటరీ సభ్యులు ఏర్పాటుచేసిన శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, చెరుకూరి నాగేశ్వరరావు, ఇంటూరి ఆంజనేయులు, ఎఫర్ట్ సంస్థ డైరెక్టర్ జాష్టి వెంకట మోహనరావు, చెరుకూరి అంజిబాబు, జాష్టి సాంబశివరావు, పార్టీ నాయకులు షేక్ రజాక్, తాటి నాగేశ్వరరావు, చెన్నుపాటి బసవరాములు తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్‌గా శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ


శ్రీనివాసరావును సన్మానిస్తున్న విక్రం నారాయణ, టీడీపీ నేతలు

చినగంజాం, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చింతగుంపల్లె ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రీమెన్ కమిటీ సభ్యులు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. గొనసపూడి గ్రామంలోని చింతగుంపల్లె పీఏసీఎస్ క్యాష్ కౌంటర్ కార్యాలయంలో పీఏసీఎస్ సీఈవో జి.శేఖర్ చైర్మన్ బత్తుల శ్రీనివాసరావు, సభ్యులు సందు శ్రీనివాసరావు, యాదాల నాగేశ్వరరావులతో ప్రమాణ స్వీకారం చేయించారు. మండల పరిధిలోని టీడీపీ నాయకులు నూతనంగా ఎంపికైన చైర్మన్, సభ్యులను సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో యువ పారిశ్రామికవేత్తలు విక్రం నారాయణరావు, అజయ్‌బాబు, టీడీపీ నాయకులు కొండ్రగుంట శ్రీహరి, రాయని ఆత్మారావు, పర్వతరెడ్డి సత్యనారాయణ, అబ్దుల్‌కలాంఆజాద్, టీ.జయరావు, మోటుమర్రి రామసుబ్బారావు, నరహరి శ్రీనివాసరావు, దివ్వకోలు రాము, వడ్లమూడి సత్యనారాయణ, పట్టాభి వెంకటేశ్వర్లు, దండుప్రోలు తిరుపతిరావు, దేవతోటి నాగరాజు, కేశనపల్లి శ్యాంబాబు, గంటా వెంకటనారాయణ, పీ.లక్ష్మీనారాయణ, పీ.వి.శ్రీనివాసరావు, కే.ఉదయ్‌భాస్కరరావు, టి.తిరుపతిరావు, ఎన్.లక్ష్మణ్‌రావు, కావూరి శారద, టీడీపీ ఇంకొల్లు మండల అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, పీఏసీఎస్ సిబ్బంది ఎస్.నాగబాబు, ఎం.వీరయ్యలు, బీజేపీ నాయకులు ఉలిచి ఏసుబాబులు పాల్గొన్నారు.

కార్యకర్త పోస్టు కేటాయింపులో అన్యాయం

● అద్దంకిలో మహిళలు, టీడీపీ నాయకుల నిరసన


నిరసన తెలియజేస్తున్న మహిళలు

అద్దంకి,ఆగస్టు14 (ఆంధ్రజ్యోతి): టీడీపీ ఆవిర్భావం నుండి పార్టీలో ఉండి, పార్టీ కోసం ఎంతో కష్ట పడ్డా అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు కేటాయింపులో అన్యాయం జరిగిందని, తెలుగుదేశం నాయకులు, మహిళలు గురువారం మండలంలోని తిమ్మాయపాలెం లో టీడీపీ జెండా వద్ద నిరసన వ్యక్తం చేశారు. వైసీపీ కార్యకర్త కు అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు కేటాయించారని ఆరోపించారు. ఇప్పటికైనా టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సారించి పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు న్యాయం జరిగేలా అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు కేటాయింపు తగు న్యాయం చేయాలని కోరారు. టీడీపీ నేతలు పరిటాల శ్రీనివాసరావు,నాగరాజు, పలువురు మహిళలు పాల్గొన్నారు.